


# విజయభాను




విశాఖపట్నం, మంగళవారం 08-10-2019 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 25 పేజీలు : 8 వెల : 1 రూపాయి

మహిషాసుర మర్ధిని అలంకరణలో
## రత్నగిరి దేవతలు
వార్త 2వ పేజీలో..

పాఠకులకు, శ్రేయోభిలాషులకు, ప్రకటనకర్తలకు, ఏజెంట్లకు,
## విజయ దశమి శుభాకాంక్షలు

పూజ, ఫలాలతో
## కనకమహాలక్ష్మికి అలంకరణ
వార్త 3వ పేజీలో..










## వైద్య రంగంలో ముగ్గురికి నోబెల్ పురస్కారం




న్యూఢిల్లీ : వైద్య రంగంలో విశేష కృషి చేసిన ముగ్గురు పరిశోధకులకు నోబెల్ బహుమతి లభించింది. అమెరికా పరిశోధకులైన విలియం కెలిన్, గ్రెగ సెమెంజాతో పాటు బ్రిటన్‌కు చెందిన పీటర్ రాట్‌క్లిప్‌లు పురస్కారాన్ని అందుకోనున్నారు. శరీరంలోని కణాల ఎలా స్పందిస్తాయి? అంటే ప్రాణవాయువు లభ్యతను బట్టి అవి స్వీకరిస్తాయన్న అంశంపై జరిపిన పరిశోధనలకు గానూ వారిని ఈ పురస్కారానికి ఎంపిక చేశామని నోబెల్ కమిటీ ప్రకటించింది. వారి పరిశోధనలు కేన్సర్, అనీమియాతో పాటు ఇతర వ్యాధులపై పోరాడేందుకు ఉపయోగపడతాయని కమిటీ తెలిపింది. వీటిని దృష్టిలో ఉంచుకొని 2019 కి గాను వీరిని నోబెల్ పురస్కారానికి ఎంపిక చేశామని కమిటీ ప్రకటించింది.

## ఫ్రాన్స్‌లో రాజ్‌నాథ్



న్యూఢిల్లీ: కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మూడు రోజుల పర్యటన తరువాయి 2లో..






# మత్స్యకారులకు జీవనోపాధుల పై అవగాహన




దేవరాపల్లి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జల వనరులశాఖ ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ నీటి పారుదల జీవనోపాదుల అభివృద్ధి పథకం ద్వారా జైకా సంస్థ ఆదేశాల మేరకు ప్రతి మత్స్యకార కుటుంబాలలో ఆనందం నింపడమే జేయమని సాధన ప్రాజెక్ట్ డైరెక్టర్ మత్స్యశాఖ ఎస్.కె ఇస్మాల్ అన్నారు. సోమవారం మండలం లోని రైవాడ శారదా నది గట్టున వెలసియున్న ఎర్ర కాల్ అమ్మ ఆలయ ప్రాంగణంలో అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి మత్స్యకారుల జీవనోపాదుల పై వారికి అవగాహన కలిగి చేశారు. అలాగే ప్రభుత్వం నుంచి ప్రభుత్వం నుంచి వచ్చినటువంటి పథకాలను ఎలా సద్వినియోగం చేసుకోవాలి. అలాగే ఎటువంటి చేపలను మన రిజర్వాయర్ లో వేసుకోవాలి ఇలా మొదలగు సమస్యలపై వారికి అవగాహన కలిగి చేశారు. జిల్లాలో మొత్తం మత్స్యకారుల కు సంబంధించి ఈ సాధన ప్రాజెక్టు జలవనరుల శాఖ ఆధ్వర్యంలో పని చేయడం జరుగుతుందని తెలిపారు.

అనంతరం మత్స్యకారుల నుంచి లైసెన్స్ గడువు పెంచుకునేందుకు ఒక్కొక్కరి నుంచి 220 రూపాయలను వసూలు చేశారు. ఈ కార్యక్రమంలో రైవాడ జలాశయం ఏఈ కార్తీక్, మత్స్యశాఖ ఎఫ్ డి ఓ శ్రీదేవి ,సాధన టీం లీడర్ పి. పుల్లారావు,మాడుగుల నియోజకవర్గ యాదవ సంఘం ఇంచార్జ్ చల్లా తాతయ్యలు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



దేవి నవరాత్రులలో భాగంగా 20వ వార్డు రామజోగిపేట రామ్ బాయ్స్ ఆధ్వర్యంలో దీపారాధన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా 20వ వార్డు జివియంసి మాజీ కార్పొరేటర్ బుద్ధల అనూరాధ, మాజీ ప్రెసిడెంట్ రాష్ట్ర కార్యదర్శి యువజన విభాగం మన్యాల శ్రీనివాస్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బ్రాండిక్స్ 44వ మహిళా వైద్యశిబిరం



అచ్యుతాపురం : బ్రాండిక్స్ లో ఆదివారం నిర్వహించిన 44 వ ఆడపిల్లల, మహిళా వైద్య శిబిరానికి 140 మంది ఆడపిల్లలు, మహిళలు హాజరైనట్లు బ్రాండిక్స్ ప్రతినిధులు తెలిపారు. ఈ వైద్య శిబిరం లో లైఫ్ స్ప్రింగ్ ఆసుపత్రి వారిచే ఆడపిల్లలకు రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. అలాగే 30 మంది మహిళలకు మహాత్మాగాంధీ క్యాన్సర్ ఆసుపత్రి వారిచే క్యాన్సర్ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.

# అర్హులందరికి రైతు భరోసా పథకం వర్తిస్తుంది

మాకవరపాలెం : అర్హులందరికీ రైతు భరోసా పథకం వర్తిస్తుందని మండల వ్యవసాయాధికారి చిరంజీవి తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఇందుకు సంబం దించి మండల వ్యాప్తంగా 14,945 దరఖాస్తులు అందినట్లు చెప్పారు. వీటిని అప్‌లోడ్ చేశా మన్నారు. ప్రస్తుతం ఇందులో ఎన్ని దర ఖాస్తులు తిరస్కరణకు గురైందో తెలియాల్సి ఉందన్నారు.

అధిక శాతం మంది రైతులు సాధికార సర్వేలో లేరని, అటువంటి వారు సర్వేను త్వరితగతిన చేసుకోవాలని సూచించారు.

# మహిషాసురమర్ధిని అలంకరణలో రత్నగిరి దేవతలు



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో క్షేత్ర రక్షకులుగా ఉన్న శ్రీ వనదుర్గ,కనకదుర్గమ్మ అమ్మవార్లు దసరా మహొత్సవాలలో భాగంగా తొమ్మిదవ రోజు సోమవారం మహిషాసురమర్ధిని అలంకారములో భక్తులకు దర్శనము ఇచ్చారు. ఈ సందర్భంగా భక్తులు, గ్రామస్థులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవార్లను దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించారు.

# ఈవా ఫ్రెష్ రెస్టారెంట్‌ను ప్రారంభం

భీమునిపట్నం: తగరపువలస ఆంధ్రా బ్యాంక్ ప్రక్కన ఈవా ఫ్రెష్ రెస్టారెంట్‌ను అలీవర్ రాయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రెస్టారెంట్ నందు మంచి రుచులతో కూడిన వంటకాలు, ఆరోగ్యనకు ఎలాంటి హాని లేకుండా తయారయ్యే వంటకాలు,ఇక్కడ చికెన్ గ్రిల్,బర్గర్స్, శాండ్ విచ్,రచస్ బౌల్ కేక్స్ ఇంకా ఇవన్నీ ఒకే ప్రదేశంలో భీమిలి రోడ్డు నందు ఈవా ప్రెష్ నందు లభించనున్నట్లు అన్నారు.

### వెదురుపాక పీఠాధిపతి గాడ్‌ను
### మర్యాద పూర్వకముగా కలిసిన దేవస్థానం ఈవో త్రినాధరావు



అన్నవరం : తూ.గో. జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారా యణ స్వామివారి దేవ స్థానం కార్య నిర్వహణా ధికారి వేంద్ర త్రినాధ రావు సోమవారం తూ.గో. జిల్లా వెదురుపాక పీఠాధి పతి గాడ్‌ని మర్యాద పూర్వకముగా కలసి ఆయన ఆశీర్వాదములు పొందారు.

# రైతు భరోసా కార్యక్రమంలో పాల్గొన్న తహశీల్దార్ ఈశ్వరరావు



భీమునిపట్నం: భీమిలి మండలం మజ్జి వలస, బోడ మెట్ట పాలెం, రైతు భరోసా కార్యక్రమంలో తహశీల్దార్ ఈశ్వరరావు పాల్గొన్నారు. అలాగే భీమిలి జోన్ 13వవార్డ్ చిల్లపేట స్కూల్లో రైతులను రెవిన్యూ డిపార్ట్మెంట్ వి ఆర్ ఓ గీత పిలిపించి పథకం కోసం వివరాలు తెలియజేశారు.

అర్హులైన రైతులను అప్లికేషన్లు పెట్టుకోలాలని కోరారు. ఈ కార్యక్రమంలో వి అర్ ఏ లు, గ్రామ వాలంట్రీలుతో పాటు, 13వార్డ్ ప్రెసిడెంట్ వేణుగోపాల్ రెడ్డి,సీనియర్ నాయకుడు చిల్ల గణేష్ రెడ్డి, సరగడ శివా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

## ఫ్రాన్స్‌లో రాజ్‌నాథ్

నిమిత్తం కొద్దిసేపటి క్రితమే ఫ్రాన్స్ బయలుదేరారు. ఫ్రాన్స్ నుంచి భారత వాయుసేన కొనుగోలు చేస్తున్న 36 రాఫెల్ యుద్ధ విమానాల్లో తొలి విమానాన్ని స్వీకరించడానికి ఆయన ఈ పర్యటన చేపట్టారు. భారత వాయుసేన ఆవిర్భావ దినోత్సవమైన అక్టోబర్ 8న ఫ్రాన్స్ భారత్‌కు తొలి రాఫెల్ యుద్ధ విమానాన్ని అందజేయనుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసే కార్యక్రమంలో రాజ్‌నాథ్ పాల్గొని, తొలి రాఫెల్ యుద్ధ విమానాన్ని అందుకుంటారు. రాఫెల్ యుద్ధ విమానాల తయారీ సంస్థ డసాల్ట్ ఏవియేషన్‌కు చెందిన అధికారులు సైతం ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

# శ్రీ మహా వారాహి అమ్మవారిగా శ్రీ శారదా స్వరూప రాజశ్యామలా అమ్మవారు



పెందుర్తి: విశాఖ శ్రీ శారదాపీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామివారు మరియు ఉత్తరపీఠాధిపతి శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామివారి ఆశీస్సులతో నేడు 9వ రోజు కూడా విశాఖ శ్రీ శారదాపీఠ ప్రాంగణంలో గల శ్రీ శారదా స్వరూప రాజశ్యామలా శరన్నవరాత్రి మహూత్సవాలు గురువందనంతో ప్రారంభమైనవి. ముందుగా గోపూజ, గణపతి పూజ, పుణ్యాహవాచన కార్యక్రమాలను పూజ్య స్వామివారు ప్రారంభించారు. మండపారాధనాది కార్యక్రమాలు కూడా శాస్త్రోక్తంగా పండితులు నిర్వహించారు. అనంతరం శ్రీ స్వామివారు శ్రీ శారదా స్వరూప రాజశ్యామలా అమ్మవారికి విశేషాభిషేకం నిర్వహించారు. అలాగే నేటి ఉదయం చండీహూమం, శ్రీ చక్రారార్చన అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. శ్రీ శారదా స్వరూప రాజా శ్యామలా అమ్మవారు శ్రీ మహా వారాహి అమ్మవారిగా భక్తులను అనుగ్రహించారు. సాయంత్రం వందలాది మంది మహిళలు కుంకుమ పూజలలో పాల్గొన్నారు. అనంతరం పూజ్యస్వామి వారు అమ్మవారికి ఏక దశ హారతులు ఇచ్చారు. అలాగే అశేషంగా తరలి వచ్చిన భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# చీకటిలో వెలుగును పంచే దేవతలు




సిటీ అంతా నిద్రపోతున్న వేళ వారు మాత్రమే మేల్కొని ఉంటారు. నగరానికి పట్టిన మలినాన్ని తొలగిస్తారు. సిటీనీ చెత్తా చెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచుతారు. గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ కార్మికుల జీవితాలను స్పృశించేలా రూపొందించిన షార్ట్ ఫిల్మ్ ఏంజిల్స్ ఇన్ ద డార్క్ వారి జీవితాలను కళ్లకు కడుతోంది. 12 నిమిషాల ఈ చిత్రాన్ని సుధాకంటి రూపొందించగా... అజ్గర్ అలీ దర్శకత్వం వహించారు. ఈ షార్ట్ ఫిల్మ్‌లో నగరంపై ప్రేమాభిమానం కలిగిన ఎందరో పౌరులు ఇందులో నటించారు. స్వచ్ఛ నగరం కోసం అహర్నిశలు పనిచేస్తున్న కార్మికుల జీవితాలపై ప్రభావం చూపించే బృహత్తర యజ్ఞంలో వారందరూ భాగస్వాములయ్యారు. ఎంతో కష్టపడి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్న ఆ కార్మికుల శ్రమ, వారి కష్టాన్ని నగర ప్రజలందరికీ అర్థమయ్యేలా చెప్పడం వారికి మేమున్నామన్న అభయాన్ని కలిగించడం కోసమే ఈ షార్ట్ ఫిల్మ్‌ను నిర్వాహకులు రూపొందించారు. కొందరి నిర్లక్ష్యం కారణంగా... కోట్ల రూపాయల ఖర్చును ఏవిధంగా దుర్వినియోగమవుతోందో ఈ షార్ట్ ఫిల్మ్ ద్వారా ప్రజలందరికీ అర్థమయ్యేలా చేశారు. అర్ధరాత్రి వేళ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ ప్రమాదానికి గురైన పార్వతి అనే మున్సిపల్ వర్కర్... తాగుబోతు డ్రైవర్ కారణంగా ప్రమాదానికి గురైన సంఘటనను ఈ షార్ట్ ఫిల్మ్‌లో ఎంతో హృద్యంగా చిత్రీకరించారు. ఆ తర్వాత జీవితంలో ఆమెకు ఎదురైన కష్టాలను ఏ విధంగా ఎదుర్కొని నిలబడిందో చిత్రంలో కీలకంగా మలచారు. పనిని ఆరాధనగా భావించే పార్వతి జీవితంలో ఎదురైన సవాళ్లను ఒక్కొక్కటిగా అధిగమించిన తీరును రేష్మ సిద్ధిఖీ సమర్థవంతంగా పోషించగా... సిద్ధిఖీ, సతీష్ సారిపల్లె కీలక పాత్రల్లో నటించారు. విశాఖ నగర పౌరునిగా ఈ ప్రాంతం మంచి, చెడులను ప్రజలకు తెలియజేయాలన్న ఉద్దేశంతో నిత్యం గ్రేటర్ మున్సిపల్ కార్మికులతో చర్చించి... వారి కష్టసుఖాలను తెలుసుకొని... చిత్రాన్ని రూపొందించానన్నారు శ్రీమతి సుధాకంటి. నగర ప్రజల్లో స్వచ్ఛతపై స్పృహ పెంచాలన్న ఉద్దేశంతో తొలిసారిగా ఈ ప్రయత్నం చేశానన్నారు. ఈ ప్రయత్నాన్ని వీఎంఆర్‌డిఏ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్ ఎంతో అభినందించారు. శుభ్రత, స్వచ్ఛత విషయంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని ఆయన చెప్పారు. నగర పారిశుధ్యం పటిష్టతకు... ఈ ప్రయత్నం ఎంతో ముందడుగని... జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ సృజన అభినందించారు. ప్రొఫెసర్ ఏ ప్రసన్న కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విశాఖ స్వచ్ఛ భారత్ బ్రాండ్ అంబాసిడర్ బాలమోహన్ దాస్ తోపాటు. విశాఖ పోర్ట్ ట్రస్ట్ డిప్యూటీ ఛైర్మన్ పీఎల్ హరినాథ్ తోపాటు, డీసీఐఎల్ యండీ రాజేశ్ త్రిపాఠి పాల్గొన్నారు. పౌరులు బాధ్యతతో వ్యవహరిస్తే... స్వచ్ఛ వైజాగ్ కాన్సెప్ట్ విజయవంతమవుతుందని... షార్ట్ ఫిల్మ్ ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించడాన్ని వారు అభినందించారు.

# ఇసుక సమస్యను పరిష్కరించండి.. భవన నిర్మాణ కార్మికులను ఆదుకోండి



గాజువాక: ప్రభుత్వం ఇసుక విధానాన్ని సరళీకృతం చేయాలని, కూలిపనులు లేక అల్లాడుతున్న భవన నిర్మాణ రంగ కార్మికులను ఆదుకోవాలని శ్రీమహాక్ష్మీ గృహ నిర్మాణ వర్కర్స్ సంక్షేమ సంఘం ప్రతినిధులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. శ్రీహరిపురం శ్రీమహాక్ష్మీ గృహ నిర్మాణ వర్కర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భారీర్యాలీ నిర్వహించారు. ఎక్స్‌సర్వీస్‌మెన్‌కాలనీ లేబర్ జం. నుంచి కోరమండల్‌గేటు ప్రధాన రహదారిమీదుగా మల్కాపురం మరిడిమాంభ కళ్యాణ మండపం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక తెదేపా ఎమ్మెల్యే పి.గణబాబు సంఘీభావం తెలిపి కార్మికులనుద్దేశించి మాట్లాడుతూ అర్ధం, పర్ధం లేని విధానాలతో ప్రజలను వైకాపా ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తుందని మండిపడ్డారు. ఇసుక విధానాన్ని ఆన్‌లైన్ చేయడం, ఇసుక అందుబాటులో లేకపోవడం వలన నిర్మాణాలు ఎక్కడిక్కడ నిలిచిపోయాయని, సుమారు 4 నెలలు కావస్తున్న సమస్య పరిష్కారం కాకపోవడం వలన భవన నిర్మాణ కార్మికులు రోడ్డున పడ్డారని, వారి బ్రతుకులు చిందర వందర అయ్యాయని ఆవేదన వ్యక్తం చేసారు. ఇటువంటి విధానాలకు స్వస్తి చెప్పి పాత పద్ధతిలో సరసమైన ధరకు ఇసుకను అందుబాటు లోనికి తీసుకురావాలని కోరారు. లేని యెడల భవననిర్మాణ కార్మికులకు ఆత్మహత్యలే శరణ్యమని ఆందోళన వ్యక్తం చేసారు. శ్రీ మహాక్ష్మీ గృహ నిర్మాణ వర్కర్స్ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు అర్దాల రాము మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వాన్నికి ఓటు వేసినందుకు తగిన శాస్తి జరిగిందని వాపోయారు. ముఖ్యమంత్రి జగన్ నిర్ణయాల వలన భవనిర్మాణ కార్మికుల ఆర్థికంగా చితికి పోయారని మండి పడ్డారు. కూలీ చేస్తేగాని పూట గడవని భవన నిర్మాణ కార్మికులకు పనిలేక ఆర్థికంగా చితికి పోయామని, రోడ్డున పడ్డామని వాపోయారు. ఇప్పటికైన సమస్యను పరిష్కరించాలని, తమ ఓపికన పరీక్షించవద్దని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు కంబాల సింహాచలం, గుల్లలరాజు, ఏ.మదన్ మోహన్, డి.నాగరాజు, వియ్యపు వినయ్, జి.బుజ్జి, డి.మోహన్‌రెడ్డి, టి.కనకరాజు, ఏ.బాలరాం, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో మేడల్ వైద్య పరీక్షలకు సుస్తీ

**- నాలుగు రోజులైనా రాని వైద్య పరీక్షలు రిపోర్ట్ - ఆసుపత్రి చుట్టూ రోగులు ప్రదక్షిణలు**



దేవరాపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు అన్ని మలేరియా ,టైపాయిడ్ తప్ప పి హెచ్ సి లో ఏడు రకాలు టెస్టులు ,సి హెచ్ సి ల్లో 16 రకాల పరీక్షలు నిర్వహించాలని ,వందపడకల ఆసుపత్రిలో 40 ,రకాల పరీక్షలుకు మేడల్ సంస్థకు కట్ట బెట్టింది. దీనివలన ,ప్రభుత్వ బాధ్యత నుండి తప్పుకోని మేడల్ సంస్థ కు పరిక్షలకు అప్పగించటం వలన ,మేడల్ సంస్థ ప్రతి ఆసుపత్రిలో అతి తక్కువ జీతం లేబ్ టెక్నీషియన్ ను పెట్టుకోని ఆసుపత్రికి వచ్చిన రోగులనుండి శాంపిల్స్ తీసుకోని అనకాపల్లి ఏరియా ఆసుపత్రికి పంపిస్తున్నారు. అనకాపల్లి ఏరియా ఆస్పత్రి పరిధిలో సబ్బవరం, పెందుర్తి, గాజువాక ,సింహచలం, అచ్చుతాపురం, మునగపాక ,అనకాపల్లి ,కె కోటపాడు ,దేవరాపల్లి ,చీడికాడ, చోడవరం, వి. మాడుగుల తదితర మండలాల్లో సిహెచ్‌సి, పిహెచ్‌సిలు ఉన్నాయి వీటిద్వారా వెళ్ళిన శాంపిల్ ను ఒకరోజు ముందుగా పంపించి వాటిని మరుసటి రోజు పరీక్షలు నిర్వహించి మరల ప్రభుత్వ ఆసుపత్రికి పంపుతున్నారు. దీనివలన రోగులు నానా అవస్థలు పడుతున్నారు ఈ నెల 3 న తీసుకువెళ్లిన రిపోర్ట్ లు ,నేటికీ ఈ మండలాల పరిధిలో ప్రభుత్వ ఆసుపత్రుకు చేరక పోవడంతో, ప్రభుత్వ ఆసుపత్రి వైద్య పరీక్షలు చేయించుకున్న రోగులు పరిస్థితి అగమ్యగోచరంగా తయారు అయ్యింది ,మేడల్ అధికారులు ను అడిగితే ,పరీక్షలు నిర్వహించే , లిక్విడ్ పైనుండి పంపించలేదని ,రెండవ ప్రక్కన సార్వర్ పని చేయలేదని చేప్పడం దారుణం. ఇన్ని రోజులు శాంపిల్స్ తీసుకోని వెళ్ళినకాలంలో పరీక్షలు చేయక పోవడం సక్రమంగా రిపోర్టులు రావటంలెదని ,రోగులు ఆందోళన చెంది పై అధికారులు పిర్యాదు చేసిన ,ప్రతీ ఓపి సీటుకు ,మేడల్ నుండి రూపాయి, రెండు రూపాయలు వరకు డి ఎం, జిల్లా వైద్యాధికారికి స్థానిక డాక్టర్లు కు పది రూపాయలు కమిషన్ అందుతుంది. దీనికి కక్కుర్తి పడిన అధికారులు మేడల్ పై ఎటువంటి చర్యలు తీసుకోలేక పోతున్నారు.ఒక పక్క పి హెచ్ సి ల్లోను ప్రభుత్వ లెబ్ టెక్నీసియన్ లేక ,మేడల్ పై ఆధారపడ్డ రోగులు ను వెంటనే ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న డిమాండ్ చేసారు. ఎపిడిమిక్ సీజన్ అవడంతో రోగులకు మరిన్ని కష్టాలు తప్పడం లేదని అన్నారు ,జిల్లా అంతా ఇదే పరిస్థితి ఉందని ,ప్రభుత్వం స్పందించి మేడల్ కాంట్రాక్టు రద్దుచేసి ,ప్రస్తుతం మేడల్ పనిచేస్తున్నవారి సేవలు ప్రభుత్వ ఉపయోగించు కోని ,ప్రభుత్వ మే వైద్య పరీక్షలు నిర్వహించాలని ,మేరుగైన వైద్యం అందించాలని కోరారు సిహెచ్ రాజు సిపిఎం మండల కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# దుర్గాదేవికి ప్రత్యేక పూజలు, భారీ అన్నదానం



చోడవరంః దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండలంలోని గజపతినగరం గ్రామంలోని దుర్గాదేవి మండపం వద్ద సోమవారం భారీ అన్నదానం నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా దుర్గాదేవి అమ్మవారికి విశేష అలంకరణ నిర్వహించి ప్రత్యేక పూజలు జరిపారు. మధ్యాహ్నం అన్నదానం ఘనంగా నిర్వహించారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు ఫ్యాషన్ షో పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరచిన వారికి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బహుమతులను అందచేశారు. దుర్గాభవానీ ఉత్సవ కమిటీ, భవానీ మాలధారులు, గ్రామ పెద్దలు, భక్తుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అన్ని ఫిర్యాదులను సత్వరం పరిష్కరించండి

## జివిఎంసి కమిషనర్ డా॥ జి.సృజన



విశాఖపట్నం: స్పందన కార్యక్రమం, డయల్ యువర్ కమిషనర్‌లో వచ్చిన అన్ని ఫిర్యాదులను మూడు రోజుల్లో వ్యక్తిగతంగా పరిశీలించి పరిష్కరించాలని జి.వి.ఎం.సి. కమిషనర్ డా॥ జి.సృజన పేర్కొన్నారు. స్పందన కార్యక్రమంలో కాన్ఫరెన్స్ హాలులో సోమవారం ఫిర్యాదులు పరిష్కారంపై విభాగాధిపతులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా "స్పందన" కార్యక్రమానికి ప్రథమ ప్రాధాన్యతనిచ్చి ఫిర్యాదు ఏదైనా పరిష్కారం చూపాలని కోరారు. ఒకవేళ పరిష్కరించడానికి వీలు పడకపోతే కారణాన్ని వివరిస్తూ వారికి సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. సెప్టెంబర్ 23 నుండి 29 వరకు 606 ఫిర్యాదులు రాగా 20 ఫిర్యాదులను పరిశీలించలేదని పేర్కొన్నారు. పరిశీలన (అండర్ ప్రాసెస్)లో 49 ఫిర్యాదులున్నాయని వెల్లడించారు. సెప్టెంబరు 30 నుండి అక్టోబరు 6వ తేదీ వరకు 108 ఫిర్యాదులు వచ్చాయని వాటిని తక్షణం పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. రియల్ టైం మోనిటరింగ్ సిస్టంను సక్రమంగా నిర్వహించాలని కోరారు. ఎక్కువగా ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక విభాగాలకు ఫిర్యాదులు నమోదవుతున్నందున సాధ్యాసాధ్యాలు పరిశీలించి జవాబు ఇవ్వాలని పేర్కొన్నారు. సాంకేతిక, ఫైనాన్స్ అంశాలుంటే ఆ విషయాన్నే సదరు ఫిర్యాదుదారుకు విన్నవించాలని తెలియజేశారు. ముఖ్యమంత్రి డేష్ బోర్డులో వివరాలు ప్రదర్శితమవుతున్నందున "స్పందన"కు ప్రథమ ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. విభాగాధిపతులు ఫిర్యాదుల వారీగా పరిష్కారం, ఎందుకు పరిష్కారం కానిదానికి సంబంధించిన వివరాలు బుధవారంలోగా రిపోర్టు సమర్పించాలని పేర్కొన్నారు

సమావేశంలో అదనపు కమిషనర్లు సోమనారాయణ, ఏ.వి.రమణి, సన్యాసిరావు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వై.మంగపతిరావు, చీఫ్ ఇంజనీర్ వెంకటేశ్వరరావు సి.సి.పి. విద్యుల్లత, జె.డి. సత్యనారాయణ, డి.సి.ఆర్. ఫణిరాం, ఎ.డి.హెచ్. దామోదరరావు తదితరులు పాల్గొన్నారు.


**భారతీయ రైల్వేలు**

భారత ప్రభుత్వం
రైల్వే మంత్రిత్వ శాఖ
రైల్వేబోర్డు

రైల్వే మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం డైరెక్టర్ (ఫైనాన్స్), రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ (ఆర్‌విఎన్ఎల్) పోస్టులకు అర్హతగల వ్యక్తుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తుంది. వివరణాత్మక ప్రకటన కోసం, దయచేసి www.indianrailways.gov.in/railwayboard ని చూడండి. ఎన్‌క్లోజర్‌లతో పాటు దరఖాస్తులు (02 కాపీలు) వీటికి పంపవచ్చు:

డైరెక్టర్ (డిప్యుటేషన్)
రైల్వే మంత్రిత్వ శాఖ (రైల్వే బోర్డు)
రూమ్ నెంబర్ 110-ఎ, రైల్ భవన్
న్యూఢిల్లీ -110001

దరఖాస్తులు స్వీకరించడానికి చివరి తేదీ **06.11.2019** న సాయంత్రం **05:00**. చివరి తేదీ తర్వాత వచ్చిన దరఖాస్తులు తీసుకోబడవు. మరియు ఈ విషయంలో ఎటువంటి కరస్పాండెన్స్ ఇవ్వబడదు. **3231/19**

వినియోగదారులకు చిరునవ్వుతో సేవలు


# జిల్లా స్థాయి మాస్టరు అథ్లెటిక్స్‌లో తెలుగు పండిట్‌కు పతకాల పంట




చోడవరంః విశాఖపట్నం పోలీస్ బ్యారెక్సు నందు ఈ నెల 6న నిర్వహించిన జిల్లా స్థాయి మాస్టర్సు అథ్లెటిక్స్ పోటీలలో మండలంలోని జుత్తాడ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల తెలుగు పండిట్ గుడిమెట్ల సత్యనారాయణ పతకాల పంట పండించాడు. డిస్క్ త్రో పోటీలో ప్రథమ స్థానం సాధించగా, 200, 400 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ బహుమతులు సాధించి మూడు పతకాలు సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. డిశెంబరు నెలలో నెల్లూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు. గ్రామ పెద్దలు మళ్ల అప్పల సత్యనారాయణ, పీలా వెంకట గణేష్, మళ్ల కోటేశ్వరరావు, దొడ్డి సన్యాసినాయుడు, మళ్ల తమ్మునాయుడు, అప్పారావు, రాపేటి త్రినాద్,దొడ్డి ప్రసాదు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు సత్యనారాయణను అభినందించారు.

# ప్రతి ఒక్కరు ప్రజా సాధికార సర్వేలో నమోదు చేయించుకోవాలి



చోడవరంః ప్రజా సాధికార సర్వేలో నమోదు కాని వారు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అబ్దిపొందే అర్హత సాధించేందుకు వెంటనే నమోదు చేసుకోవాలని అంభేరుపురం వి.ఆర్.వో, ఒ.కిరణ్ కుమార్, పంచాయతీ శెక్రటరీ బొడ్డు సత్యనారాయణ అన్నారు. అంభేరుపురం గ్రామ సచివాలయంలో వాలెంటీర్లతో సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అందచేస్తున్న రైతుబరాసా పథకం పొందేందుకు ప్రతి ఒక్కరు ప్రజా సాధికార సర్వేలో నమోదు చేసుకునేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పెంటకోట ముత్యాలనాయుడు, వాలెంటీర్లు కళ్యాణి, పుష్ప, గౌరీ, శిరీషా తదితరులు పాల్గొన్నారు.

# డయల్ యువర్ కమిషనర్‌కు 10 ఫిర్యాదులు



విశాఖపట్నం: జి.వి.ఎం.సి. ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ (నెంబరు 1800-4250-0009) కార్యక్రమానికి 10 ఫిర్యాదులు అందాయి. కమిషనర్ డా॥ జి.సృజన ఫిర్యాదులను స్వీకరించారు. 3వ జోన్‌కు 3 ఫిర్యాదులు, 4వ జోన్‌కు ఒక ఫిర్యాదు, 5వ జోన్‌కు 4 ఫిర్యాదులు, 6వ జోన్‌కు 1, అనకాపల్లి జోన్‌కు 1 మొత్తం 10 ఫిర్యాదులు రాగా 1వ జోన్, 2వ జోన్, భీమిలి జోన్ల నుండి నిల్ ఫిర్యాదులు వచ్చాయి. ఈసందర్భంగా సంబంధిత అధికారులు ఫిర్యాదులను స్వయంగా పరిశీలించి మూడు రోజుల్లోగా సవివర నివేదికను సమర్పించాలని కోరారు.

# స్పందనకు 85 ఫిర్యాదులు

విశాఖపట్నం: స్పందనలో నమోదైన ఫిర్యాదుదారులను సందర్శించి ఎన్ని రోజులలో పరిష్కరిస్తారన్నది తెలియజేయాలని జి.వి.ఎం.సి. కమిషనర్ డా॥ జి.సృజన పేర్కొన్నారు. అదేవిధంగా ఫిర్యాదు పరిష్కారం అయిన తరువాత ఆ విషయాన్ని ఫిర్యాదుదారుకు తెలియజేయడంతోపాటు స్పందన రిజిష్టర్‌లో నమోదు చేయాలని వివరించారు.

జి.వి.ఎం.సి. ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమానికి మొత్తం 85 ఫిర్యాదు అందాయి. జివిఎంసి కమిషనర్ డా॥ జి. సృజన ఫిర్యాదులను స్వీకరించారు. జి.వి.ఎం.సి ప్రధాన కార్యాలయానికి సంబంధించి 49 ఫిర్యాదులు, 8, 2, 3 జోన్లు, అనకాపల్లి జోన్లకు నిల్ ఫిర్యాదులు. 1వ జోన్‌కు 8, 4వ జోన్‌కు 2, 5వ జోన్‌కు 20, 6వ జోన్‌కు 6, భీమిలి జోన్‌కు నిల్ ఫిర్యాదులందాయి.

# తక్షణమే ఇసుక సరఫరా చేయాలి



మధురవాడః రాష్ట్ర ప్రభుత్వం ఇసుకను తక్షణమే సరఫరా చేయాలని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు .సోమవారం కొమ్మాది కూడలి వద్ద నుండి మధురవాడ వరకు బిజెపి ఆధ్వర్యంలో ఇసుక కొరతపై ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర యువజన మోర్చ ప్రధాన కార్యదర్శి కె .ఎన్ .పి చక్రవర్తి నాయకత్వంలో ర్యాలీ నిర్వహించారు . ముందుగా భిక్షాటన కార్యక్రమం నిర్వహించి అనంతరం ర్యాలీగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్వీఎస్ ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలల నుండి నేటి వరకు ఇసుక సరఫరాపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో కార్మికులందరూ రోడ్డున పడాల్సిన దుస్థితి నెలకొందని ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ చూపి ఇసుకు కొరతపై తక్షణమే చర్యలు చేపట్టాలి డిమాండ్ చేశారు. రాష్ట్రం లో ఇసుక కొరత వల్ల కార్మికులు తమ జీవనోపాధి కోల్పోడం జరిగిందని. ఈ పరిస్థితి వలన భవన నిర్మాణ కార్మికులు పని లేకుండా పస్తులతో ఉంటు చివరకు కార్మికుల కుటుంబాలతో ఆత్మహత్యలు చేసుకొనే పరిస్థితి కలిగిందని.

ప్రభుత్వం ఇప్పటికైనా ఇసుక విధానం పైన వెంటనే స్పందించి రాష్ట్రవ్యాప్తంగా యుద్ధ ప్రాతిపదికన పైన నివారణ చర్యలు చేపట్టాలని రాష్ట్ర యువజన మోర్చ ప్రధాన కార్యదర్శి కె .ఎన్ .పి చక్రవర్తి డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమములో బిజెపి యువమోర్చా ప్రధాన కార్యదర్శి తాతి పూడి ప్రదీప్ కుమార్ ,నగర యువమోర్చా అధ్యక్షుడు ఫణికుమార్ ,బిజెపి నాయకులు ఎల్లపు ఈశ్వరరావు ,ఐదో వార్డు ప్రధాన కార్యదర్శికి అరుణ్ ప్రసాద్ ,నాలుగో వార్డు ప్రధాన కార్యదర్శి కె రవికుమార్ పలువురు బిజెపి నాయకులు భవన కార్మికులు పాల్గొన్నారు.

# గీతం మహిళా టెన్నిస్ జట్టు ఎంపిక

ఈ నెల 10 నుంచి 12వ తేది వరకు జరగనున్న దక్షిణ మండల అంతర్ విశ్వవిద్యాలయ టెన్నిస్ (మహిళల) పోటీలలో పాల్గొనే గీతం విశ్వవిద్యాలయం జట్టును ఎంపిక చేసినట్లు గీతం స్పోర్ట్సు బోర్డు కార్యదర్శి డాక్టర్ కె.రామకృష్ణారావు తెలిపారు.

జట్టులో ఎమ్. అలేఖ్య, ఆర్. భవ్య, శ్రావ్య, కె. సుగుణ నాయుడు సభ్యులుగా ఉంటారని ఆయన పేర్కొన్నారు.

జట్టు కెప్టెన్‌గా ఎమ్. అలేఖ్య వ్యవహరిస్తారని తెలిపారు.

# మహిషాసురమర్ధనిగ చంద్రంపాలెంలో దుర్గాలమ్మ దర్శనం



మధురవాడః చంద్రంపాలెం జాతర గట్టుపై కొలువైయున్న శ్రీ పంచముఖ ఆంజనేయ శ్రీ షిర్డీ సాయినాధ సహిత శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 9వ రోజు సోమవారం అమ్మవారి మూల విరాట్ కు పంచామృత సుగంధ జలాభిషేకం, కుంకుమభిషేకాలు నిర్వహించి అమ్మవారిని శ్రీ మహిషాసురమర్ధని దేవి గా అలంకరించారు, అనంతరం సహస్ర కుంకుమార్చనలు, లక్ష తులసి పూజలు చేసి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందించారు, ఉదయంనుంచి సుమారు వెయ్యి మంది మహిళా భక్తులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పిళ్లా కృష్ణంనాయుడు, గౌరవ అధ్యక్షులు పోతిన వరం, ఆలయ కమిటీ అధ్యక్షులు పిళ్లా సూరిబాబు, ఉపాధ్యక్షులు శంకాబత్తుల రాంబాబు, పివిజి అప్పారావు, సెక్రటరీ నాగోతి తాతారావు, కోశాధికారి అప్పారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ పిళ్లా శ్రీనువాసరావు, పిళ్లా రామారావు ఆలయ కమిటీ సభ్యులు పిళ్లా వెంకటరమణ, కేశనకుర్తి అప్పారావు, దుక్క వరం, జగుపిల్లి నాని, పోతిన అచ్చియ్యపాత్రుడు పీస రమణ, ఆలయ ముఖ్య సభ్యులు పిళ్లా కృష్ణమూర్తిపాత్రుడు, పోతిన పైడిరాజు, పిళ్లా అప్పన్న, పి.వి.రమణ మూర్తి, పిళ్లా పోతురాజు, పోతిన రాంబాబు, మరుపిల్లి బుల్లిబాబు, గ్రామ పెద్దలు, ఆలయ అర్చకులు పట్నాల సుబ్బారావు శర్మ, హరి ప్రసాద్ శర్మ, మూర్తి శర్మ తదితరులు పాల్గొన్నారు.

# 10వ తేదీ నుండి డా. వైయస్ ఆర్ కంటి వెలుగు

## ఇంచార్జి జిల్లా కలెక్టర్ ఎల్. శివ శంకర్



విశాఖపట్నం: 10వ తేదీ నుండి జిల్లాలో డా. వైయస్ ఆర్ కంటి వెలుగు పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు ఇన్చార్జి జిల్లా కలెక్టరు ఎల్.శివ శంకర్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైద్య సిబ్బంది ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులకు అక్టోబర్ నెలలో మొదటి దశలో ప్రాథమిక కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి తదుపరి దశలో సమగ్ర కంటి పరీక్షలు నిర్వహిస్తారని చెప్పారు. ప్రాథమిక దశలో గుర్తించిన కంటి సమస్యలతో బాధపడు విద్యార్థులకు సమగ్ర కంటి పరీక్షలు నవంబర్1 నుండి డిసెంబర్ 31వరకు నిర్వహించి, అవసరమైన వారికి కంటి అద్దాలు తదితర వైద్య సేవలు ఉచితంగా అందించబడ తాయన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు,వైద్య, విద్య అనుబంధ శాఖలు ప్రైవేట్ ఆసుపత్రులు, స్వచ్ఛంద సంస్థలు పాల్గొంటాయని, జిల్లా యంత్రాంగం సహకరిస్తారన్నారు. ప్రజలందరూ డా. వైయస్ ఆర్ కంటి వెలుగు కార్యక్రమంలో భాగస్వాములై పిల్లలందరూ ఉచితంగా కంటి పరీక్షలు పొందేటట్లు అందరికీ అవగాహన కల్పించాలన్నారు.

జిల్లాలో 6 లక్షల 41 వేల మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. సమావేశానికి ముందు కంటి వెలుగు వైద్య కిట్, రిజిస్టర్లు, కరపత్రాలను ఆయన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జెసి 2 ఎమ్. వి. సూర్యకళ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తిరుపతి రావు, డి ఈ ఓ లింగేశ్వర రెడ్డి, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ ప్రకాష్, డెమో రత్నకుమారి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పూజ, ఫలాలతో కనకమహాలక్ష్మికి అలంకరణ



బురుజుపేటః విశాఖ నగరంలో గల శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి శరన్న వరాత్రి మహోత్సవములలో భాగంగా మంగళవారం ఉదయం శ్రీ అమ్మవారు శ్రీ కనకమహాలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ అమ్మవారికి గులాభి పూజ ఫలములు పూజ జరిగినది. అనంతరం శ్రీచక్రనవవర్ణార్చన జరిగినది. ఈ అలంకరణ దాతలు సన్యాసి నాయుడు , లక్ష్మీపతి రాజు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవార్ని దర్శించుకొన్నారు. మంగళవారం నాడు 'శ్రీ కనకమహాలక్ష్మి స్వర్ణాభరణ అలంకారములో అమ్మవారు దర్శనమిచ్చేదరు. అలాగే అమ్మవార్కి 108 స్వర్ణపుష్పాలతో పూజ నిర్వహింపబడును.

ఈ కార్యక్రమంలో ఆలయ ఉపకమీషనర్ కార్యనిర్వాహణాధికారి ఎన్.వి.ఎస్.ఎన్. మూర్తి, పర్యవేక్షకులు ఎన్.వి.వి.ఎస్.ఎస్.ఏ.ఎన్. రాజు, పి. శ్రీనివాస్, ఏ. త్రిమూర్తులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# డయల్ యువర్ కలెక్టర్‌కు 8 కాల్స్



విశాఖపట్నం: సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన డైల్ యువర్ కలెక్టర్ కార్యక్రమానికి 8 మంది ఫోన్ చేసి సమస్యలను విన్నవించుకున్నారు. జెసి 2 ఎం. వి. సూర్య కళ ఫోన్ కాల్స్ కు సమాధానాలు ఇచ్చారు. రోలుగుంట మండలం బుచ్చింపేట గ్రామం నుండి పోతు రాజుల నాయుడు మాట్లాడుతూ గుర్రంపేట పాఠశాలకు కాంపౌండ్ వాల్ నిర్మించడం జరిగిందని బిల్లులు చెల్లించవలసిన దిగా విన్నవించుకున్నారు. సబ్బవరం నుండి గండి శ్రీను ఫోన్ చేసి తాను గ్రామ సెక్రటేరియట్ కు శానిటేషన్ ఇన్స్పెక్టర్ గా దరఖాస్తు చేసుకున్నానని, కానీ తనను జీవీఎంసీ కి, కేటాయించారని, తాను బి ఫార్మసీ చేసినందున నియామకం ఆపు చేశారని తనకు న్యాయం చేయాల్సిందిగా కోరారు. విశాఖపట్నం 23 వ వార్డు నుండి ఈశ్వర రావు మాట్లాడుతూ 20 ఏ సిటీ బస్సు లేకపోవడంతో చాలా మంది ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ఆ బస్సును పునరుద్ధరించాలని కోరారు. పాయకరావుపేట నుంచి ఎస్ కన్నబాబు ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయమని, గాజువాక నుంచి డాక్టర్ మురళీ కృష్ణ హౌస్ కమిటీ ద్వారా, పట్టాలు మంజూరు చేశారని కానీ జీవీఎంసీ అధికారులు ప్లాన్ అప్రూవల్ ఇవ్వకపోవడంతో బ్యాంకు రుణాలు ఇవ్వడం లేదని ఫిర్యాదు చేశారు.

# క్యాంపస్ ఇంటర్వ్యూలలో 1022మంది గీతం విద్యార్థుల విజయకేతనం

సాగర్‌నగర్‌ః గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో జరుగుతున్న ప్రాంగణ నియామకాలలో ఇంజనీరింగ్ విద్యార్థులు విజయకేతనాన్ని ఎగరవేస్తున్నారు. ముఖ్యంగా ఇంజనీరింగ్ ఆఖరి సంవత్సరం అభ్యసిస్తున్న విద్యార్థులను ప్రాంగణ నియామకాలు నిర్వహిస్తున్న ప్రముఖ కంపెనీలు భారీ వేతనాలతో ఎంపిక చేసుకుంటున్నాయి. ప్రముఖ ఐటి సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) విద్యార్థులకు జాతీయ స్థాయిలో టిసిఎస్ నింజా పేరిట ఉద్యోగ అర్హత పరీక్షను నిర్వహించి ప్రతిభ కనబరిచిన మొత్తం 370 మంది విద్యార్థులను ఎంపిక చేసికోగా , మరోప్రముఖ ఐటి దిగ్గజం ఎక్సెంచ్యూర్ 311 మంది విద్యార్థులను ఎంపిక చేసుకుంది. బిగ్‌డేటా ఎనాలిటిక్స్‌లో పేరొందిన సంస్థ మూసిగ్మాకు 103 మంది విద్యార్థులు ఎంపిక కాగా, డెల్లాయిట్ సంస్థకు 34 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. టిసిఎస్ డిజిటెల్‌కు 14 మంది, మైక్రోసాఫ్ట్‌కు 4 విద్యార్థులు ఎంపికయ్యారు. అలాగే కాగ్నిజెంట్, ఎన్‌సిఆర్, ఫ్యాక్ట్‌సెట్ వంటి ఐటి కంపెనీలతో పాటు ఫియట్, ఇండియన్ నేవి తదితర సంస్థలు గీతంలో ఇప్పటివరకు నిర్వహించిన ప్రాంగణ నియామకాల ద్వారా మొత్తం 1022 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని ట్రైనింగ్ ప్లేస్‌మెంట్ డైరక్టర్ గురుమూర్తి గంగాధరన్ సోమవారం తెలిపారు.

కొత్త తరహ ఉద్యోగాలు :

ఈ ఏడాది ప్రాంగణ నియామకాలు నిర్వహిస్తున్న కంపెనీలు గతానికి భిన్నంగా ఇంజనీరింగ్ విద్యార్థులలో కోడింగ్ నిపుణతపై అధికంగా దృష్టి పెడుతున్నాయని ట్రైనింగ్ ప్లేస్‌మెంట్ అధికారి గురుమూర్తి గంగాధరన్ వెల్లడించారు. కోడింగ్‌తో పాటు ప్రోగ్రామింగ్ స్కిల్స్, మెషిన్ లెర్నింగ్, క్లౌడ్ కంప్యూటింగ్, రోబోటిక్స్, బిగ్‌డేటా, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వంటి అంశాలపై విద్యార్థులకు గల అవగాహన ఆధారంగా ఎంపికలు జరిగాయన్నరు. అదేవిధంగా సైబర్ సెక్యూరిటీ అంశాలతో పాటు విద్యార్థుల ప్రాజెక్టులో, ఇంటర్న్‌షిప్ వంటి వాటిపై రిక్రూటర్లు ప్రధానంగా ప్రశ్నలు సందిస్తున్నారని ఆయన తెలిపారు. దీనికి గాను గీతం విశ్వవిద్యాలయం విద్యార్థులను అన్ని విధాలుగా సిద్ధం చేస్తున్నామని ముఖ్యంగా నిపుణుల పర్యవేక్షణలో ప్రత్యేకంగా శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థుల విషయ పరిజ్ఞానాన్ని విడివిడిగా విశ్లేషించి లోటు పాట్లను తెలియజేయటం ద్వారా ప్రాంగణ నియామకాలలో విజయం సాధించడానికి మార్గాన్ని చూపుతున్నట్లు తెలిపారు. రానున్న రెండు నెలలలో జపాన్ సంస్థ డెన్సో, ఒరాకిల్, విప్రో తదితర సంస్థలు ప్రాంగణ నియామకాలకు తేదీలను ఖరారు చేశాయని తెలిపారు.

కాగా ప్రాంగణ నియామకాలలో ఎంపికైన విద్యార్థులను గీతం విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ అభినందించారు. రానున్న ప్రాంగణ నియామకాలలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఎంపిక కాగలరన్న ఆశాభావాన్ని ఆకాంక్షను వ్యక్తం చేశారు.

# విజయభాను సంపాదకీయం

## సంద్రంలో అల'జడులు'

వాతావరణ మార్పును అరికట్టడంపై ఇటీవలే ఐక్యరాజ్యసమితి సదస్సు ప్రధాని మోదీ సహా అనేకమంది దేశాధినేతలు ప్రసంగించారు. మరోవైపు భారత్ భారీ వానలు, వరద సమస్యలతో సతమతమవుతున్నది. దేశవ్యాప్తంగా కురుస్తున్న వానలకు దాదాపు రెండువందల మంది బలయ్యారు. ఉత్తరప్రదేశ్, బిహార్, మహారాష్ట్ర, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్, జమ్ముకశ్మీర్ మొదలైన రాష్ట్రాలలో వానలు తీవ్ర ప్రాణ, ఆస్తి నష్టం కలిగించడంతోపాటు జన జీవనాన్ని అత లాకుతలం చేశాయి. ఇతర రాష్ట్రాలలో కూడా వానలు ఇంత భారీనష్టాన్ని కలిగించనప్పటికీ తీవ్ర వరద సమస్యను సృష్టిస్తున్నాయి. హైదరాబాద్‌తో పాటు అహ్మదాబాద్, పుణె, లక్నో తదితర నగరాల్లో జడివానలు బీభత్సం సృష్టిస్తున్నాయి. ఉత్తరప్రదేశ్‌లో అత్యధికంగా దాదాపు 110 మంది ప్రాణాలు కోల్పోయారు. బిహార్‌లో దాదాపు 30 మంది మరణించారు. దాదాపు 26 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. పడవల ద్వారా సహాయ కార్యక్రమాలను చేపడుతున్నారు. ఆకాశం నుంచి చూస్తే పాట్నా నగరం ఒక చెరువు మాదిరిగా మధ్యలో ఇండ్ల నిర్మాణాలు కట్టినట్టుగా కనిపిస్తున్నదని చెబుతున్నారు. మహారాష్ట్రలోని పుణె జిల్లాలోనూ ఇరువై మందికిపైగా మరణిం చారు. వేలాదిమందిని ముంపు ప్రాంతాల నుంచి తరలించారు. ఇప్పటికే పలు రాష్ట్రాలలో ప్రకృతి బీభత్సాలను ఎదుర్కొనే వ్యవస్థలు ఏర్పాటయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వాలు విపత్తుల నిర్వహణ బృందాల తోడ్పాటుతో సహాయక చర్యలను చేపడుతున్నాయి. అయినా మన దేశంలో ప్రకృతి సృష్టి స్తున్న బీభత్సాలను ఎదుర్కొనడంలో ఇంకా నేర్చుకోవలసింది, చేయవలసింది ఎంతో ఉన్నదని ఈ అనుభవాలను బట్టి తెలుస్తున్నది. ఐరాస ఆధ్వర్యంలోని వాతావరణ మార్పు పై అంతర్ ప్రభుత్వ కమిటీ (ఐపీసీసీ) వాతావ రణ మార్పు ప్రభావాలపై సెప్టెంబర్ 25న ఒక నివేదికను విడుదలచేసింది. ఇందులో భారత్‌కు సంబంధించిన అంశాలు పరిశీలనార్హమైనవి. హిమాలయాలలోని మంచు కరుగుడు ప్రభావం దేశ ప్రజలపై విపరీతంగా ఉంటుంది. ఈ మంచు పది భారీ నదులకు ఆధారం. ఇక్కడి జీవ వైవిధ్యానికి, జీవనానికి ఆయువుపట్టు. 200 కోట్లమంది జీవితాలపై ఈ ప్రభావం ఉంటుంది. వాతావరణ మార్పు వల్ల సముద్ర మట్టాలు పెరుగుడు ప్రభావం కూడా భారత్‌పై తీవ్రంగా ఉంటుంది. భారత్‌లో రుతుగమనాల రాకపోకలు మారిపోయి, అంచనా వేయడం కష్టంగా మారుతున్నది. తుఫానులు తీవ్రంగా మారుతయి. గంగా, బ్రహ్మపుత్ర వరదలు మరింత కల్లోలం సృష్టిస్తాయి. 7,500 కిలోమీట ర్ల పొడుగునా ఉండే తీర ప్రాంతంలోని 56 కోట్ల మంది జీవితాలపై ఈ ప్రభావం ఉంటుంది. తీర ప్రాంత నగరాలైన ముంబయి, కోల్‌కతా, చెన్నై మరింత తీవ్రరీతిలో వరద ముప్పును ఎదుర్కొంటాయి. సముద్ర నీటిమూలంగా తీర ప్రాంత భూములు వ్యవసాయానికి పనికి రాకుండా పోతాయి. మంచి నీటి సమస్య కూడా తలెత్తుతుంది. వరదలే కాదు, కరువులూ ఈ ప్రాంత ప్రజలను పీడిస్తాయి. కొన్ని ప్రాంతాలు వరదమయం అవుతుంటే మరికొన్ని ప్రాంతాలు నీటికి కటకటలాడుతయి. ఈ సమస్యలన్నీ ఇప్పటికే అనేక సార్లు చర్చించుకున్నవే. కానీ ఇప్పుడు అనుభవానికి వచ్చిన సందర్భమిది. పైగా ప్రకృతి వైపరీత్యాలు ఏ రూపంలో ఎట్లా వస్తాయో ఊహించేటివి కావు. వాటి ప్రభావాలు కూడా అనూహ్యమే. అన్ని ప్రాంతాలలో ఒకేవిధమైన ప్రభావం ఉండదు. వైపరీత్యాలు ప్రతిసారి అదే రీతిలో సంభవించవు. అందువల్ల వీటిని ఎదుర్కొనడం ప్రభుత్వాలకు పెద్ద సవాలు. సెప్టెంబర్ చివరివారంలో ఇంత భారీగా వానలు కురువడమేమిటనేది చాలా మందిని ఆశ్చర్యప రుస్తున్నది. ఈ పాటికి రుతుపవనకాలం ముగింపునకు వచ్చేదశ ఇది. కానీ వానలు ఇంకా కొన సాగడమే కాదు, అక్టోబర్‌లో కూడా కురియవచ్చునని వాతావరణ వేత్తలు అంటున్నారు. రాజ స్థాన్‌లో సెప్టెంబర్ ఒకటి నాటికి వెనుకకు మళ్ళాల్సిన రుతుపవనాలు అక్టోబర్ రెండవ వారంలో కానీ తిరోగమించవని ఒక అంచనా. ఒకసారి రుతుపవనాలు గతితప్పిన తర్వాత ఎప్పుడు వస్తా యో, ఏ విధమైన బీభత్సాన్ని చూపిస్తాయో చెప్పలేం. వాతావరణ మార్పు ప్రభావాలు ఏ విధంగా ఉండబోతున్నాయనే అంచనాలు ఇప్పటివరకు స్పష్టంగా లేవు. అవి మన అంచనాకు అందకపో వచ్చు. అయినా అధ్యయనాలు సాగించవలసిందే. ప్రకృతి ఆగ్రహం ఏ రూపంలో వచ్చినా తట్టుకు నేవిధంగా విపత్తు నిర్వహణ వ్యవస్థలను రూపొందించుకోవాలె. ప్రకృతి వైపరీత్యాలను తట్టుకోవ డం, సహాయం అందించడం నగరాలలో ఒక రీతిలో, పల్లెలో మరోవిధంగా ఉంటుంది. అందువల్ల ప్రజలను ఈ వైపరీత్యాలకు తట్టుకునేవిధంగా సమాయత్తం చేయాలె. నగరాల నిర్మాణాలు, జనజీ వనంలో మార్పు రావాలె. మనం ఒక పెద్ద ఉత్పాతాన్ని తరచు ఎదుర్కొంటూ ఉంటామనే స్పృహ ప్రభుత్వాలకు, ప్రజలకు ఏర్పడాలె.

## స్పందన వినతులను సత్వరమే పరిష్కరిస్తాం



శ్రీకాకుళం: స్పందన కార్యక్రమానికి వచ్చిన వినతులను సత్వరమే పరిష్కరించనున్నట్లు జిల్లా కలెక్టర్ జె.నివాస్ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో స్పందన కార్యక్రమం జరిగింది. జిల్లా నలుమూలల నుండి తమ సమస్యలను పరిష్కరించవలసినదిగా అనేక మంది వినతులను సమర్పించారు. ముందుగా రేగిడి మండలం గుల్లపాడు గ్రామం నుండి విచ్చేసిన ఇ. ఆదినారాయణ తనకు మంజూరు కావలసిన ఎస్సీ కార్పొరేషన్ రుణం తన పేరుగల వేరే వ్యక్తికి మంజూరయినందున, తనకు న్యాయం చేకూర్చాలని వినతిపత్రాన్ని సమర్పించారు. గార మండలం బూరవిల్లి గ్రామం నుండి పల్లా అప్పారావు శ్రీకాకులం నుండి భగవాన్ సాయి పృధ్వీరాజ్, పలాస మండలం సన్నాదేవి గ్రామం నుండి దుమ్ము బాలకృష్ణ, బూరవిల్లి గ్రామం నుండి కొవ్వూరు ఈశ్వరరావులు తాము దివ్యాంగులమైనందున తమకు ట్రై సైకిళ్లను మంజూరు చేయవలసినదిగా కోరారు. సంతకవిటి మండలం శేషాద్రిపురం గ్రామం నుండి టి.సూర్యనారాయణ తన రేషన్ కార్డును తొలగించవలసినదిగా కొందరు వ్యక్తులు స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేసారని, తాను రేషన్ కార్డునకు అర్హుడనేనని దయచేసి తన రేషన్ కార్డును రద్దు చేయవద్దని కోరారు. ఎచ్చెర్ల మండలం కె.డి.పాలెం గ్రామం నుండి పక్కల్ల సంతోష్ , గత 2 నెలలుగా తనకు రేషన్ సరకులను పంపిణీ చేయడం మానివేసి, దురుసుగా ప్రవర్తిస్తున్న వాలంటీర్ పై తగు చర్యలు తీసుకుని, తనకు న్యాయం చేకూర్చవలసినదిగా కోరారు. తాను ఆప్తమాలజిలో శిక్షణ పొంది వున్నానని చాలా కాలంగా ఖాళీగా వున్న ఆప్తమాలిజీ అసిస్టెంటు పోస్టులను భర్తీ చేసి తనకు ఉద్యోగ అవకాశం కలిగించ వలసినదిగా కోరారు. భామిని మండలం బండ్రసింగి గ్రామం నుండి ఆరిక. ఇరన్ని తాను సాగు చేసుకుంటున్న పంట పొలంలో బోరు వేయవలసినదిగా కోరారు. శ్రీకాకుళం మండలం సింగుపురం గ్రామం నుండి ఎల్. నారాయణ తన భర్త ఆస్తిని ఎల్.బుచ్చెమ్మ అక్రమంగా వ్రాయించుకున్నందున ఆమె పేరున గల పట్టాదారు పాసు పుస్తకం, అడంగల్ ను రద్దు పరచాలని కోరారు. వజ్రపు కొత్తూరు మండలం నుండి బత్తని రవికుమార్ తనకు గల సర్వే నెం . 495/5 లో వున్న 60 సెంట్ల పల్లపు భూమికి టైటిల్ డీడ్, పట్టాదారు పాసుపుస్తకం మంజూరు చేయాలని కోరారు. సంబంధిత శాఖాధి కారుల ద్వారా సత్వరమే సమస్యలు పరిష్కస్తామని కలెక్టర్ హామీనిచ్చారు.

ఈ కార్యక్రమానికి సంయుక్త కలెక్టర్ కె.శ్రీనివాసులు, జిల్లా రెవిన్యూ అధికారి బి.దయానిధి, హౌసింగ్ పి.డి. టి వేణు గోపాలరావు, డ్వామా పి.డి. హెచ్.కూర్మారావు తదితరులు హాజరైనారు.

## స్పందన కార్యక్రమంలో ట్రైసైకిళ్ల పంపిణీ

శ్రీకాకుళం: స్పందన కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ జె.నివాస్ చేతుల మీదుగా 6 గురు విభిన్నప్రతిభావంతులకు ట్రైసైక్ళును పంపిణీ చేసారు. గార మండలం బూరవల్లి గ్రామానికి చెందిన కె.ఈశ్వర రావు, పల్లా అప్పారావు, పలాస మండలం సుమాదేవి గ్రామానికి చెందిన డి.బాలకృష్ణ, రేగిడి ఆమదాలవలస మండలం, లచ్చన్నవలస గ్రామానికి చెందిన పి.నారాయణరావు, శ్రీకాకుళానికి చెందిన డి.భగవాన్ శ్రీపృధ్వీరాజ్, జి.రాజ్యలక్ష్మిలకు ట్రైసైకిళ్ళను కలెక్టర్ అందచేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్పందన కార్యక్రమం ద్వారా వచ్చు వినతులను సత్వరమే పరిష్క రిస్తున్నామని చెప్పారు. వీరంతా సోమవారం స్పందన కార్యక్ర మంలో తమకు ట్రైసైకిళ్ళ మంజూరులో సౌలభ్యం కలిగించాలని తెలిపారు.

## డయల్ యువర్ కలెక్టర్‌కు 14 వినతులు

శ్రీకాకుళం: డయల్ యువర్ కలెక్టర్ కు 14 వినతులు వచ్చాయి . సోమవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని రెవిన్యూ డివిజనల్ అధికారి బి.దయానిధి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఫోన్ చేసి తమ సమస్యలను తెలిపారు. నరసన్నపేట నుండి బి.రాములమ్మ ఫోన్ చేస్తూ పారిశు ద్య కార్మికులైన తమకు జీతాలను చెల్లించలేదని ఫిర్యాదు చెసారు. సంతకవిటి మండలం మందరాడ నుండి టి.సురెష్ కుమార్ మాట్లాడుతూ రైతు భరోసా పథకాన్ని ఆన్ లైన్ చెయ్యాలని కొరారు. కొత్తూరు మండలం మాతల నుండి ఎం.చంద్రశేఖర్ మాట్లాడుతూ కౌలు రైతు కార్డును మంజూరుచేయాలని కొరారు. పొలాకి నుండి వైశైలజ ఫోన్ చెస్తూ తాము గృహాన్ని నిర్మించు కున్నామని, అయితే దానికి సంబంధించిన బిల్లు ఇంతవరకు మంజూరుచేయలేదని పేర్కొన్నారు. బూర్జ మండలం అల్లెన నుండి టి.కృష్ణారావు మాట్లాడుతూ పి.ఎం.కిసాన్ యోజన పథకాన్ని వర్తింపచేయాలని కొరారు. హిరమండలం మండలం కోరాడ నుండి టి.వి.రమణ మూర్తి మాట్లాడుతూ నిర్వాశిత కాలనిలో ఇళ్లకు నీరు నిలిచిపోతుందని , కావున తగు చర్యలు తీసుకొవాలని కొరారు. కొత్తూరు మండలం మాతల నుండి జి.వసంత లక్ష్మి మాట్లాడుతూ తనకు అంత్యోదయ కార్డును మంజూరు చేయాలని కొరారు. మెలియాపుట్టి మండలం మెట్టూరు నుండి ఆర్ .ఓమ్ శంకర్ మాట్లాడుతూ రైతు బరోసా దరఖాస్తులో తప్పులు నమోదయ్యాయని చెప్పారు. శ్రీకాకులం నుండి జి.మన్మథరావు మాట్లాడుతూ నగరంలోని ప్రయివేటు జూనియర్ , డిగ్రీ కళాశాలలు దసరా సెలవుల్లో కూడ తరగతులను నిర్వహిస్తున్నారని ఫిర్యాదు చెసారు. వంగర మండలం మగ్గూరు నుండి జి.ఖగేంద్ర నాయుడు మాట్లడుతూ తమ గ్రామములో పంచాయతీ కార్యాలయం ఉండగా, కార్యకర్త ఇంటిని సచి వాలయంగా అద్దెకి తీసుకు న్నారని ఫిర్యాదు చెసారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు హెచ్.కూర్మారావు, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు కె.వి.ఆదిత్య లక్ష్మీ , బి.సి.కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు జి.రాజారావు ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత చింతనతో ఆరోగ్యం



శ్రీకాకుళం: ప్రశాంత చింతనతో ఆరోగ్యం సిద్ధిస్తుం దని ప్రముఖ రాజయోగ శిక్షకులు ఆత్మ ప్రకాష్ భాయ్ అన్నారు. శ్రీకాకుళం మండల వీధిలోగల బ్రహ్మకుమారి ఈశ్వ రీయ విశ్వవిద్యా లయం శాఖలో ఆధ్యాత్మిక విలువలపై సోమ వారం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్రహ్మ కుమారీ ప్రధాన కార్యా లయం మౌంట్ అబు నుండి విచ్చేసిన ఆత్మ ప్రకాష్ భాయ్ ఆధ్యాత్మిక విలువలపై ప్రసంగించారు. మానసిక రోగం వలన అధికంగా శారీరక రోగాలు వస్తున్నాయని, శుభ చింతనతో, ప్రశాంతమైన ఆలోచనలతో ఆరోగ్యం బాగుంటుందని పేర్కొన్నారు. రాజయోగ ద్వారా మానసిక ప్రశాంతత చేకూరుతుందని, మానసిక స్థైర్యం లభిస్తుందని చెప్పారు.

కార్యక్రమానిలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డిఎస్పీ ఏ.ఎస్.చక్రవర్తి మాట్లాడుతూ సహజ రాజయోగలో బ్రహ్మ కుమారీ సంస్థ కృషి అమోఘమన్నారు.

## ఘనంగా ఢోలోత్సవం



యానాం : భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీకృష్ణ చైతన్య యాదవ సంఘం, శ్రీ సూర్య బలిజ సంఘం ఉత్సవ దారులుగా ఆలయ సముదాయ కమిటీ ఆధ్వర్యంలో డోలోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు స్థానిక విష్ణాలయం వీధిలో గల వెంకటేశ్వర స్వామి బాల ఆలయంలో తిరుమల తిరుపతి తరహాలో జరిగే బ్రహ్మోత్సవాలు సోమవారం అష్టలక్ష్మి యోగం తదితర పూజా కార్యక్రమాలను పండితులు వాడపల్లి గోపాల చర్యలు ఆధ్వర్యంలో సుప్రభాతసేవ నుండి పవళింపు సేవ వరకు పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ సముదాయ కమిటీ అధ్యక్షుడు కాపగంటి ఉమా శంకర్, గంధం శంకర్రావు, ఆకులు నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

**ఉంజల్ సేవ** : మంత్రి మల్లాడి దంపతులులి యానం భూ సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి బాల ఆలయంలో తిరుమల తిరుపతి తరహాలో జరుగుతున్న 17వ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఆలయంలో నిర్వహించిన ఉంజల్ సేవ లో పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి క ృష్ణారావు సతీమణి విజయలక్ష్మి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు స్థానిక వీధిలో గల భూ సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి బాల ఆలయంలో ఆలయ సముదాయ కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవదారుచే అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న బ్రహ్మో త్సవాల్లో భాగంగా మంత్రి మల్లాడి దంపతులు నక్షత్ర ఉత్సవం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు అదేవిధంగా ఎస్పీ రచన సింగ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ఉత్సవ దారులు, భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు తిరుమల తిరుపతి తరహాలో జరుగుతున్న 17వ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఆలయంలో నిర్వహించిన ఉంజల్ సేవ లో పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి క ృష్ణారావు సతీమణి విజయలక్ష్మి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు స్థానిక వీధిలో గల భూ సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి బాల ఆలయంలో ఆలయ సముదాయ కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవదారుచే అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంత్రి మల్లాడి దంపతులు నక్షత్ర ఉత్సవం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు అదేవిధంగా ఎస్పీ రచన సింగ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ఉత్సవ దారులు, భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఏసిటీ న్యూస్ రిపోర్టర్ హేమసుందర్‌కు అక్షర రత్న పురస్కారం



విశాఖపట్నం : సీనియర్ జర్నలిస్టు, ఏసిటీ న్యూస్ రిపోర్టర్ నేమాల హేమ సుందరరావు అక్షర రత్న పురస్కారాన్ని విజయవాడ ప్రెస్ క్లబ్లో అందుకున్నారు. గత 24 సంవత్సరాల నుంచి పాత్రికేయ రంగంలో హేమసుందర్ అందించిన సేవలను గుర్తించిన ఉభయగోదావరి జిల్లాల కేంద్రంగా పనిచేస్తున్న ఆదరణాలయ చారిటీస్, వేదిక క్రియేటివిటీ, కల్చర్, టాలెంట్ అండ్ వేరియస్ స్కిల్ సొసైటీలు అక్షర రత్న పురస్కారంతో సత్కరించాయి. ఈ పురస్కారాన్ని హేమసుందర్ వేదిక సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ నరేంద్ర ఆరవల్లి, నన్నయ్య విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధిపతి ఆచార్య డాక్టర్ టి.సత్యనారాయణ ఇతర ప్రముఖుల సమక్షంలో అందుకున్నారు.

## 11న ఛలో ఎస్సీ కార్పోరేషన్ జయప్రదం చేయాలి

రోలుగుంట : ఎస్సీ కార్పోరేషన్‌లో గతేడాది మంజూరైన రుణాలు ఇవ్వాలని కోరుతూ 11న ఛలో ఎస్సీ కార్పోరేషన్ ఎండి ఆఫీసు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఈరెల్లి చిరంజీవి కోరారు. ఎస్సీ కార్పోరేషన్‌లో గతేడాది మంజూరైన బ్యాంకు సంబంధించిన, సంబంధం లేని రుణాలు రద్దు అని మంత్రి విశ్వరూప ప్రకటించటం సిగ్గు చేటన్నారు. అక్టోబర్ 11న ఛలో ఎస్సీ కార్పోరేషన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కెవిపిఎస్ పిలుపునిచ్చిందన్నారు.

## రెండురోజులలో విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్‌ను సందర్శించిన 9000 మంది సందర్శకులు



విశాఖపట్నం : పోర్ట్ ట్రస్ట్ 86వ ఆవిర్భావ దినోత్సవాన్ని పోర్ట్ యాజమాన్యం ఘనంగా నిర్వహించింది. ఆవిర్భావ దినోత్సవంలో విశాఖ వాసులను కూడా భాగస్వాములను చేయాలని పోర్ట్ యాజమాన్యం నిర్ణయించింది. ఇందు కోసం పోర్ట్ లో జరుగుతున్న ఎగుమతులు, దిగుమతులు పోర్ట్ కార్యకలాపాలను ప్రత్య క్షంగా వీక్షించే అవకాశం కల్పించారు. 6 వ తేదీ ఉదయం 9 గంటలకు పోర్ట్ డెప్యూటీ చైర్మన్ పి.ఎల్.హరనాథ్ జెండా ఊపి పోర్ట్ సందర్శ కులకు స్వాగతం పలికారు. ఈ కార్య క్రమంలో పోర్ట్‌ట్రస్టీలు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ప్రజలు, విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున పోర్ట్ ను సందర్శిం చేందుకు తరలి వచ్చారు. ఫిషింగ్ హార్బర్ లోని స్లీప్ వే జెట్టి నుంచి బస్సులు ఏర్పాటు చేశారు. మొదటి రోజే పోర్ట్ ను 4 వేల మంది నగరవాసులు సందర్శించి సంతోషం వ్యక్తం చేశారు. మొదటి రోజు నగర వాసుల నుంచి భారీ గా స్పందన రావడం తో రెండో రోజు పోర్ట్ సందర్శన కోసం అధికారులు అదనపు బస్సు లను ఏర్పాటు చేశారు. ఫిషింగ్ హార్బర్ నుంచి కంటైనర్ టెర్మి నల్, ఈ. క్యూ 1 టు 7 బెర్త్ ల వరకు తిప్పి అక్కడ జరుగుతున్న కార్యకలాపాలను గైడ్ ల ద్వారా వివరించే ఏర్పాట్లు చేశారు. పోర్ట్ సందర్శన పట్ల విశాఖ వాసులు సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు పోర్ట్ సందర్శన పట్ల సంత ృప్తి వ్యక్తం చేశారు. పోర్ట్ సందర్శన కార్యక్రమాన్ని పోర్ట్ ఉన్నతాధికారులు, సీనియర్ అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించారు.

మొత్తం రెండు రోజులలో 9 వేల మంది పోర్ట్‌ను సంద ర్శించారు. పోర్ట్ సందర్శనను ఎటువంటి ఇబ్బందీ కలగకుండా ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా పోర్ట్ ఉన్నతాధికారులు నిర్వహించడం పట్ల పోర్ట్ డెప్యూటీ చైర్మన్ పి. ఎల్ హరనాథ్ సిబ్బందిని ప్రశంసించారు.

## పాత్రికేయులకు అండగా ప్రభుత్వం

### - ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారిస్తాం - 'నిజం' వార్షికోత్సవంలో ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ




విశాఖపట్నం : రాష్ట్ర ప్రభుత్వం పాత్రికేయులకు సంపూర్ణ సహకారం అందిస్తుం దని,జర్నలిస్టుల పెండింగ్ సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి జగన్ కృత నిశ్చయంతో వున్నారని ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ అన్నారు. సోమవారం పౌర గ్రంథాలయంలో నిజం మాస పత్రిక ఐదో వార్షికోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన పాత్రికేయులకు వారు పనిచేసే పరిధిలోనే ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు ప్రభుత్వం క ృషి చేస్తోందని చెప్పారు.పాత్రికేయులకు ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని సంక్షేమ ఫలాలు వర్తించేలా తన వంతు క ృషి చేస్తానన్నారు. మాజీ ఎమ్మెల్యే మళ్ల విజయ ప్రసాద్ మాట్లాడుతూ పత్రికలను నడపడం కష్టమవుతున్న ప్రస్తుత తరుణంలో ఐదేళ్ల పాటు నిరంతరాయంగా నిజం మాస పత్రిక నడపడం అభినందనీయ మన్నారు. సమాజశ్రేయస్సుకు అహర్ని శలు కృషి చేస్తున్న పాత్రికేయులకు పెన్షన్ పథకాన్ని అమలు చెయ్యాలన్న ఆలోచనలో తమ ప్రభుత్వం ఉందని అన్నారు. పాత్రికేయ వృత్తినే నమ్ముకొన్నవారికి కచ్చితంగా న్యాయం చేస్తామన్నారు. అనంతరం ప్రత్యేక సంచికను ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో నిజం ఎడిటర్ బి.రవికాంత్,విజన్ దినపత్రిక ఎడిటర్ ఎస్.ఎస్.శివశంకర్,వీజేఎఫ్ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు, శ్రీదేవి ఛానల్ ఎడిటర్ సత్యనారాయణ రాజు,ఉత్తరాంధ్ర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు ఈశ్వర్ చౌదరి, లోకల్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ కన్వీనర్లు సత్యనారాయణ ,నిష్ఠల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004



ఫిషింగ్ హార్బర్‌లో అనాధ శవం గురించి నా మిత్రుడు మునం బాలాజీ ఇచ్చిన సమాచారం మేరకు వన్ టౌన్ పోలీస్ వారి విచారణ అనంతరం అనాధ శవానికి అంతిమ సంస్కారాలు చేస్తున్న సాయి పూజా ఫౌండేషన్ ఛైర్మన్, 27వ వార్డు మాజీ కార్పొరేటర్ వానపల్లి రవి కుమార్.

## నేడు మంత్రి కృష్ణదాస్ రాక

శ్రీకాకుళం : రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి ధర్మాన కృష్ణదాస్ మంగళ వారం జిల్లాకు విచ్చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జె నివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళ వారం ఉదయం శ్రీకాకుళం రోడ్ కు ఫలక్ నుమా ఎక్స్ ప్రెస్ లో చేరుకుని మబుగాం వెళతారని చెప్పారు.

## కొత్త నీటితో కళకళలాడుతున్న రైవాడ

- 111. 90 మీటర్లకు పెరిగిన నీటిమట్టం
-కొనసాగుతున్న 732 కుసెక్కుల ఇన్‌ఫ్లో



దేవరాపల్లి : మండలంలోని రైవాడ జలాశయం కొత్త నీటితో కళకళలాడుతుంది. జలాశయం ఎగువ భాగంలో వర్షాలు కురుస్తుండడంతో క్రమేపీ పెరుగుతూ వస్తుంది. జలాశయం గరిష్ట నీటి మట్టం 114 మీటర్లు కాగా ప్రస్తుత నీటిమట్టం 111.90 మీటర్లకు చేరుకుంది. ప్రస్తుతం జలాశయంలోకి 732 కుసెక్కుల నీరు ఇన్ ఫ్లో వచ్చి చేరుతుంది. ఇంతా వరకు నీరు లేక కళా హీనంగా దర్శన మిచ్చిన రైవాడ జలాశయం పుష్కలంగా నీటి నిల్వలతో జలకళ సంతరించుకొంది. నిండుకుండలా దర్శనమిస్తున్న జలాశయాన్ని సందర్శించేందుకు సందర్శకుల సైతం అధిక సంఖ్యలో తరలి వస్తున్నారు. మంగళవారం విజయదశమి కావడంతో పర్యాటకుల తాకిడి ఎక్కువవుతుంది. ఈ జలాశయాన్ని తిలకించేందుకు చుట్టూ పక్కల మండలాలతో పాటు, విశాఖపట్నం, కొత్తవలస, ఎస్. కోట, వేపాడ ప్రాంతాలనుంచి కూడా సందర్శకులు రానున్నారు.

## చోడప్ప కుమారుల సేవాదృక్పథం



అచ్యుతాపురం : చోడప్ప (చోడప్ప స్వీట్ స్టాల్ ) కుమారులు వడిశల మురళి, ఈశ్వరరావు తమ తండ్రి జ్ఞాపకార్థముగా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలలో బాగంగా సోమ వారం మండలంలో కొండకర్ల అనాధ ఆశ్రమంలో పిల్లలకు పండ్లు , స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం అనాధ పిల్లలకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసి, నిత్యవసరాల సరుకులు కోసం ఆశ్రమం (ఈశా ఫౌండేషన్) వ్యవస్థాపకురాలుకు రూ. 3000 అందజేశారు. ఈ కార్యక్రమంలో కర్రి రమణ ,వడిశల సురేష్, దమ్ము శ్రీను, కుటుంబ సభ్యులు ఉన్నారు.

## బంగారంపేట నుంచి కొత్తపల్లి వెళ్లే మార్గంలో తారు రోడ్డు మంజూరు చేయాలి



కొయ్యూరు : కొయ్యూరు మండలంలో బంగారం పేట నుంచి కొత్తపల్లి వెళ్లే మార్గంలో తారు రోడ్డు మంజూరు చేయాలని అనేక సార్లు, అధికారులు దృష్టి కి తీసుకు వెళ్ళిన ఫలితం లేదని, ఆ గ్రామస్తులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. బంగారం పేట నుంచి కొత్తపల్లి కి మాజీ మంత్రి పసుపలేటి బాలరాజు ఒక కోటి ముప్పై రెండు లక్షలుతో, తారు రోడ్డు మంజూరు చేశారని, కాంట్రాక్టర్ మెటల్ వేసి వదిలేశారు. అయితే ఈ వర్షాకాలంలో రాళ్ళ పై నడిచి వెళ్ల లేకపోతున్నామని, ఆసుపత్రి కి వెళ్ళాలన్నా నానా అవస్థలు పడుతున్నామన్నారు గత పాలకులకు ఎన్నీ సార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేకపోయింది అన్నారు.ఇప్పటికైనా ఇటు అధికారులు గాని పాలకులు గాని బంగారం పేట నుండి కొత్తపల్లికి తారురోడ్ నిర్మాణానికి ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. స్పందన కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్ కె రహిమాన్ కు వినతి పత్రాన్ని ఆయా గ్రామస్తులు మాజీ సర్పంచ్ ఇరువాడ దేముడు పి. వాలయ్య ఫీల్డ్ అసిస్టెంట్ రాంబాబు ఎస్. క్రిష్ణ వినతిపత్రాన్ని ఎంపీడీవో రహిమాన్‌కు అందజేశారు.

## గిరిజన రైతులు సాగుచేస్తున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి




అనంతగిరి మండల తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న గిరి జన సంఘం నాయకులు మరియు గిరిజన రైతులు

అనంతగిరి : దీర్ఘకాలంగా పోరాడుతున్న గిరిజన రైతులకు కు పట్టాలు ఇవ్వలేదని వెంటనే సాగు పట్టాలను గిరిజనులకు ఇవ్వా లని గిరిజన సంఘ నాయకులు, జ్యేష్ట వెంకటరమణ, యస్.కొండలరావు, ఆధ్వర్యంలోమండల కేంద్రంలో తహశీల్దార్ ఆఫీస్ వద్ద గతంలో అటవీ హక్కుల చట్టం ప్రకారం పోడు భూము లను సాగుచేస్తున్న గిరిజన రైతులకు పట్టాలు ఇవ్వవలసి ఉన్నప్పటికీ పట్టాలు ఇచ్చి ఉండలేదని అధికారులు తప్పిదం వల్ల ఇంతవరకు సాగు రైతులకు పట్టాలు ఇవ్వడం లేదని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పోడు భూములు సాగుచేస్తున్న గిరిజన రైతులకు పట్టాలు ఇప్పించవలసిందిగా కోరుతూ గిరిజన రైతులు అనంతగిరి మండలం తహశీల్ధార్ వెంకట వరప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు.

## దుర్గమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే బూడి



దేవరాపల్లి : మండలంలోని సీతం పేట గ్రామంలో ఏర్పాటు చేసిన విజయ దుర్గమ్మను ప్రభుత్వ విప్, మాడుగుల ఎమ్మెల్యే బూడి ముత్యాలనాయుడు సోమవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భవానీ మాల ధరించిన భక్తులు ప్రభుత్వ విప్ బూడి ముత్యాల నాయుడుకు తిలకం దిద్ది ఆశీర్వదించారు. అనంతరం సరవన్నవ రాత్రి ఉత్స వాలు పురస్కరించుకొని భారీగా అన్నసమారాధన జరిగింది. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, కర్రి సత్యం, బూరె బాబురావు, గాడి సూర్యనారాయణ, జామి గోవిందా, వంటాకు శ్రీను, మండల సన్యాసినాయుడు, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల అక్టోబర్ 9,10 వ తేదిల్లో అవంతిలో అంతరిక్ష వారోత్సవాలు

భీమునిపట్నం: సామాజిక అవసరాలకు అంతరిక్ష సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించటం ద్వారా సామాన్య ప్రజల జీవన విధానంలో అనేక మార్పులు సంతరించుకున్నాయి. 1957 లో మొట్ట మొదటి కృత్రిమ ఉప గ్రహం స్పత్నేక్ 1 ప్రయోగించటం ద్వారా అంతరిక్ష అనువర్తనాలు ఈ భూమి పై మానవ జాతి మనుగడకు అభివ ృద్ధికి నాంది పలికినందుకు , బాహ్య అంతరిక్షంలోని అన్వేషనాలను శాంతియుతంగా ఉపయోగించుకోవాలనే వు ఎన్ ఓ తీర్మానానికి ప్రతీకగా ప్రతీ సంవత్సరం మన దేశంతో సహా ప్రపంచ వ్యాప్తంగా సుమారు 80 దేశాలు అంతర్జాతీయ సమాజాన్ని ఉత్సాహ పరిచేందుకు అక్టోబర్ 04 నుండి అక్టోబర్ 10 వ తేదీ వరకు అంతరిక్ష వారోత్సవాలు జరుపుచున్నారని అందులో భాగంగా సతష్ దావన్ అంతరిక్ష కేంద్రం సంప్రదాయ పద్దతిలో ప్రతీ సంవత్సరంలో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ. ఐ ఎస్ ఆర్ ఓ ఆ ధ్వర్యంలో శ్రీవారి కోటలో నిర్వహిస్తుండగా ఈ సంవత్సరం నూతనంగా సామాజిక ప్రజలతో. సహా పాటశాల విద్యార్ధులకు కళాశాల విద్యార్ధులకు సహితం అంతరిక్ష అనువర్తనాలు మరియు ఉత్సాహపరిచేందుకు ఈ వారోత్సవాలు ఆంధ్ర ప్రదేశ్, తమిళనాడు, తెలంగాణ, ఒరిస్సా లోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించుటకు గాను నిర్ణయించి ఈ సంవత్సరం ఆంధ్ర ప్రదేశ్, తమిళనాడు, తెలంగాణా లోని 15 ప్రాంతాల్లో నిర్వహించనున్నారు.

అందులో భాగంగా తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల 9 , 10 వ తేదిలలో ఈ ఉత్సవాలు నిర్వహించనున్నారు. విద్యార్ధులకు అంతరిక్ష మరియు శాస్త్ర సాంకేతికా రంగం విభాగాలపై క్విజ్, డ్రాయింగ్, డిజైన్, స్పీచ్ వంటి అనేక పోటీలు నిర్వహించి అందులో గెలుపొందిన వారికి శ్రీహరికోట అంతరిక్ష కేంద్రంలో తుది పోటి నిర్వహించి ఎస్ హెచ్ ఏ అర్ సందర్శనకు అవకాశం కల్పిం చ నున్నా మని నిర్వహుకులు తెలిపారు

ఈ కార్యక్రమంలో అనేక మంది అంతరిక్ష పరిశోధనా శాస్త్రవేతలు పాల్గొని వివిధ సమూనాలు ప్రదర్శన, ఎక్జిబిషన్, నిర్వహించి అవగాహన కల్పించనున్నారు. కావునా ఈ అవకాశాన్ని అన్ని పాటశాల మరియు కళాశాల విద్యార్ధులు ఉపాధ్యాయులు మరియు ఆశక్తీకల ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని కళాశాల మేనేజ్మెంట్ తెలియజేస్తూ అన్ని రకాల సదుపాయాలు కల్పించనున్నట్లు తెలియజేశారు.

## గ్రూపు హౌసింగ్ పనులను వెంటనే ప్రారంభించాలి

### మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు డిమాండ్



మాట్లాడుతున్న మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం : టీడీపీ ప్రభుత్వ హయాంలో 80 శాతం పూర్తి చేసిన గ్రూపు హౌసింగ్ పనులను వెంటనే ప్రారంభించాలని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు డిమాండ్ చేశారు. సోమవారం గ్రూపు హౌసింగ్ లబ్ధిదారులతో కలిసి ఆర్డీవో కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ గత తెలుగు దేశం ప్రభుత్వంలో నర్సీపట్నం పురపాలక సంఘం బలిఘట్టం, కొత్తబయపురెడ్డి పాలెం వద్ద ఎన్టీఆర్ పట్టణ గృహ నిర్మాణ సముదాయం పథకంలో 2592 మంది లబ్ధిదారులకు మంజూరు చేశారన్నారు. సదరు పనులను టాటా కన్స్ట్రక్షన్ వారు చేపట్టి 80 శాతం పూర్తి చేయగా, ప్రస్తుతం ఆ పనులను అర్ధాంతరంగా నిలిపివేయడం బాధాకరమన్నారు. ఎన్టీఆర్ గృహ నిర్మాణ సముదాయం పథకంలో లబ్ధిదారులు నిరుపేదలైనందున లబ్ధిదారులు కట్టవలసిన నగదును వాయిదాల పద్ధతిలో అప్పు చేసి చెల్లించడం వలన లబ్ధిదారులు అయోమయ పరిస్థితుల్లో ఇబ్బంది పడుతున్నారన్నారు. అంతేకాకుడా ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి ఈ ఏడాది మార్చి 17వ తేదీన నర్సీపట్నం ఎన్నికల ప్రచార సభలో లబ్ధిదారులను ఉద్దేశించి వారు కట్టాల్సిన బ్యాంకు లోను మొత్తంను లబ్ధిదారులు ఎవ్వరు కట్టవద్దని, నేను అధికారంలోకి వచ్చిన తర్వాత సదరు బ్యాంక్ లోనును పూర్తిగా మాఫీ చేస్తానని హామీ ఇవ్వడం వలన లబ్ధిదారుల సంఖ్య అనూహ్యంగా పెరిగింది. కావున ఈ పనులు వెంటనే ప్రారంభించి లబ్ధిదారులకు వినియోగంలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని, ముఖ్యమంత్రి ఎన్నికల్లో ఇచ్చిన బ్యాంక్ లోను మాఫీ హామీని నిలబెట్టుకోవాలని కోరారు. 15 రోజుల గ్రూప్ హౌసింగ్‌ను ప్రభుత్వం ప్రారంభించకపోతే లబ్ధిదారులతో కలసి అక్కడే వంట వార్పు చేసి నిరసన తెలియజేస్తామన్నారు. అనంతరం ఆర్డీవో కార్యాలయ ఎఒకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యన్న యువసేన అధ్యక్షులు చింతకాయల విజయ్, మాజీ కౌన్సిలర్‌లు పైల గోవిందు, రావాడ నాయుడు, రెడ్డి అప్పలనాయుడు, గవిరెడ్డి వెంకటరమణ, లాలం మురళీకృష్ణ, అధిక సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సత్యదేవుడ్ని దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే పర్వత



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివార్ని ఆదివారం ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పర్వత.పూర్ణచంద్ర ప్రసాద్ సతీ సమేతముగా స్వామివారి వ్రతమును ఆచరించిన అనంతరం స్వామివార్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆయనకు ఆలయ మర్యాదలతో ఆలయ ఈవో వి.త్రినాధరావు ఘన స్వాగతం పలికారు. దర్శనం అనంతరం వేద పండితులు వేద ఆశీర్వాదములు అందజేశారు. అనంతరం ఈవో త్రినాధరావు శ్రీ స్వామి వారి శేష వస్త్రము, ప్రసాదము, జపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవో ప్రసాద్, సూపరింటెండెంట్ అనకాపల్లి ప్రసాద్, గొల్లు సత్యనారాయణ, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ పోల్నాటి. లక్ష్మీ నారా యణ, ఎస్సై మురళీమోహన్, ఆరై భాస్కర ప్రసాద్, మరియు స్దానిక వైసీపీ నేతలు కొండపల్లి. అప్పారావు, కొల్లు చిన్న, ధారా వెంకటరమణ, దడాల సతీష్, తాటిపాక కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అంతకాపల్లి దుర్గాదేవి మండపం వద్ద భారీ అన్న సమారాధన



సబ్బవరం : మండలంలోని అంతకాపల్లి గ్రామంలో దేవీ శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా ఆంజనేయస్వామి గుడి వద్ద సోమవారం దుర్గాదేవి మహోత్సవ నిర్వాహకులు ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన జరిగింది. మాజీ ఎంపిపి సబ్బవరపు ముత్యాల నాయుడు, మాజీ ఆర్‌ఈసిఎస్ డైరెక్టర్ సబ్బవరపు నారాయణ మూర్తి, ముఖ్య అతిధులుగా పాల్గొని దుర్గాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. అనంతరం మధ్యాహ్నం నిర్వహించిన అన్న సమారాధనను ప్రారంభించారు. ఈ సందర్భంగా సబ్బవరపు నారాయణ మూర్తి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మిక భావం అలవర్చుకుని భక్తి భావం పెంపొందించు కోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సబ్బవరపు దేముడుబాబు, గొర్లి అప్పారావు, గొర్లి ఎర్రినాయుడు, రావాడ శ్రీరామ్మూర్తి, గొంప రమణ, గొంప అప్పలనాయుడు, లగుడు దేముడుబాబు, బొకం శ్రీను, జి ఉదయ్‌భాస్కర్, గనివాడ వెంకటరమణ, బొకం నర్సింగరావు, గొర్లి శ్రీను, చిరికి మహలక్ష్మి నాయుడు, పూడి రామేంద్రకుమార్, సి.హెచ్ గౌరీ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## రిలయన్స్ డిజిటల్ ఎలక్ట్రానిక్స్‌లో సందడి చేసిన సినీనటి రష్మీకామందన్




విశాఖపట్నం: రిలయన్స్ డిజిటల్ అతి పెద్ద ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులు వినియోగదారుల సేవలు ఆసక్తికరమైన ఆపర్లు రిలయన్స్ డిజిటల్ ప్రారంభం నేపథ్యంలో ద్వారకానగర్ లో ప్రారంభమైంది. ఈ షోరూమ్ ప్రముఖ నటి రష్మీకామందన్న చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధునా తనంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో రిలయన్స్ డిజిటల్ వినియోగ దారులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా రిలయన్స్ డిజిటల్ సీఈఓ ఎల్ బ్రియన్ ఖేడ్, ఎండీ కె.వాన్‌కిమ్ ప్రముఖ సినీనటి రష్మికా మందన్నతో ప్రారంభించారు. విశాఖలో ప్రత్యకంగా ఒక్కో కేటగిరీల వారిగా ఉత్పత్తుల కోసం ఒక్కో అంతస్తును కేటాయించారు. ఈసందర్భంగా ఎమే ఇండియా సీఈఓ మరియు ఎండీ కినాన్ కిమ్ మాట్లాడుతూ రిలయన్స్ డిజిటల్ ఆవిర్భావం నాటి నుంచి ప్రముఖ బ్రాండ్ అయిన మేం వారితో అనుసంధానం అయి ఉన్నామన్నారు. విశాఖలో మా రెండో స్టోర్ ను అందుబాటులోకి తీసుకురావడంతో మరింత చేరువ అవడంతో పాటుగా వినియోగదారులకు మా సేవలను అందించగలుగుతామన్నారు. శిక్షణ పొందిన సిబ్బంది అన్ని స్టోర్లలో అందుబాటులో వున్నారన్నారు. ప్రతి ఉత్పత్తికి ఆఫ్టర్ సేల్ సర్వీస్ అందించ బడుతుందన్నారు. రిలయన్స్ రెస్యూ వారం అన్ని రోజులు అందుబాటులో ఉండి సమగ్రమైన సంపూర్ణ సేవలు అందిస్తుందన్నారు.

# అర్హత కలిగిన ప్రతి రైతుకు రైతు భరోసా

### -అనకాపల్లి ఆర్డీవో జె.సీతారామారావు



దేవరాపల్లి : డివిజనల్ పరిధిలో అర్హత కలిగిన ప్రతి రైతుకు రైతు భరోసా తప్పక వర్తిస్తుందని అనకాపల్లి ఆర్డీవో జె. సీతారామారావు అన్నారు .సోమవారం తహసిల్దార్ కార్యాలయానికి వచ్చిన ఆయన ముందుగా తహసిల్దార్ జె.రమేష్‌బాబు మండల వ్యవసాయ అధికారి బి. సంధ్య, మండల పరిషత్ పరి పాలన అధికారి జి.వి. రమణ, ఈఓపిఆర్‌డి ఎం.రాధిక, ముందుగా సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ,డివిజనల్ పరిధిలో రెండు లక్షల పద్నాలుగు వేల మందికి పట్టాదారు రైతులు ఉన్నారని, ఇందులో ఇప్పటివరకు 120000 పట్టాదారు రైతులను రైతు భరోసా కు అర్హత గుర్తించామని, అలాగే 91 వెయ్యి 133 మంది రైతులు ను అనర్హతగా గుర్తించడం జరిగిందని ఏ కారణం చేత అనర్హత గుర్తించాము అందుకు గ్రామసభలు నిర్వహించి వాటి సమస్య లను కూడా పరిష్కారం చూపే విధంగా ఇప్పటికే గ్రామ సభల ద్వారా అనర్హత గల పట్టాదారుడు వివరించడం జరుగుతుందని ఆయన అన్నారు. పట్టాదారు పాసు పుస్తకము నుండి ఆ పట్టాకు ఆధార్ అనుసంధానం లేక పోయినా అలాగే బ్యాంక్ అకౌంట్‌కు ఆధార్ అను సంధానం లేకపోయినా అటువంటివారికి ఈ రైతు భరోసా వారి ఖాతాల్లో జమ కాదని ఈ విషయం ప్రతి పట్టాదార్ రైతు గమనిం చవలసి ఉందని ఆయన అన్నారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగం కలిగి ఉండి భూమికి పట్టాదార్ పాస్ పుస్తకం కలిగి ఉన్న వారికి ఈ రైతు భరోసా వర్తించదని అన్నారు .అలాగే పరిధిలో 15వేల మందికి ఇళ్ల పట్టాలు గుర్తించడం జరిగిందని ,స్పందన, ప్రజా సాధికార సర్వే లో వివిధ సర్వేల నుంచి వచ్చిన ఇంటి స్థలాల దరఖాస్తులను 25 వేల దరఖాస్తులను పంపగా ఇందులో కేవలం 15 వేల దరఖాస్తులు మాత్రమే గుర్తించడం జరిగిందన్నారు.

## కార్తీక మాసంలో వచ్చు భక్తులకు తగిన ఏర్పాట్లుపై ఈవో సమీక్షా సమావేశం

### - సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఈవో వి.త్రినాధరావు



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్య క్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్య నారాయణ స్వామివారి దేవస్థానంలో రాబోయే కార్తీకమాసములో రత్నగిపై భక్తుల రద్దీ అధికంగా ఉంటుంది కావున భక్తులకు మెరుగైన సేవలు అందించే విధంగా తగిన ఏర్పాట్లు పై ఈవో వి.త్రినాధరావు సోమవారం దేవస్థానం ఉన్నత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ముఖ్యంగా రత్నగిరికి రాష్ట్రం నలుమూలల నుండి కార్తీక మాసము ఏకాదశి,పౌర్ణమి రోజులలో భక్తుల రద్దీ దృష్ట్యా వారికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని దేవస్థానంలో ఉన్నత అధికారులకు,వైదిక సిబ్బందికి మరియు ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసి రమేష్ బాబు, ఏఈవో ప్రసాద్, అనంతలక్ష్మి సత్యవతీ దేవి, సూపరింటెండెంట్ అనకాపల్లి.ప్రసాద్, గొల్లు సత్యనారాయణ, ఇంజనీరింగ్ సిబ్బంది ఈఈ నూకరత్నం,డిఈ రామకృష్ణ మరియు వైదిక సిబ్బంది, దేవస్థానం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ మలమూత్ర విసర్జన నిషేధంపై అవగాహన ర్యాలీ





పెద్దాపురం : మహారాణి కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-4 ప్రోగ్రామ్, ఆఫీసర్ ఎస్.సూర్యనారాయణ ఆధ్వర్యంలో పెద్దాపురం కుమ్మరి వీధి నుండి, గ్రామదేవత మరిడమ్మ తల్లి గుడి మీదుగా సోమవారం బహిరంగ మలమూత్ర విసర్జన నిషేధంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులు ఇంటింటికి వెళ్లి బహిరంగ విసర్జన వలన కలిగే నష్టాలను గురించి వివరించారు. మరియు ప్రభుత్వం మరుగుదొడ్లను నిర్మించుకోవడానికి రూ.10,000లు వరకు సహాయం అందించుచున్నట్లు, వాటిని ప్రజలు వినియోగించుకోవలసిందిగా తెలియజేశారు.

మధ్యాహ్నం నుండి పెద్దాపురం మున్సిపల్ కమిషనర్ జి.శేఖర్ వచ్చి ప్లాస్టిక్ నిషేధం, పర్యావరణ పరిరక్షణ, మొక్కల పెంపకం గురించి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లతో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎస్.సూర్యనారాయణ, ఎన్ఎస్-ఎస్ వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

## అప్పయ్యపాలెంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

### బాధితులకు దేశం నాయకులు నిత్యావసర సరుకులు వితరణ



సబ్బవరం : మండలంలోని పెదగొల్లలపాలెం గ్రామం శివారు అప్పయ్యపాలెంలో ఆదివారం వేకువ జామున విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదంలో గొలగాని పైడిరాజు ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఇంటిలో సామానులన్నీ బూడిద పాలయ్యాయి. ఈ ప్రమాదంలో ఇంట్లో బట్టలు, బంగారం, డబ్బులు, టివి మిగిలిన వస్తువులు అగ్నికి ఆహుత య్యాయి. ఈ ప్రమాదం జరిగిన సంఘటనా స్థలానికి మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి దేశం నాయకులు బాధిత కుటుంబాన్ని పరా మర్శించి ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్నారు. పైడిరాజు కుటుంబానికి ఎమ్మెల్యే గండి బాబ్జి నిత్యా వసర సరుకులు, బియ్యం, బట్టలు, నూనె,పప్పులు, కూరగాయలు ఇతర వంట సామాగ్రి, వంట పాత్రలు అందించారు. ఈ సందర్భంగా బాబ్జి మాట్లాడుతూ బాధిత కుటుంబానికి ప్రభుత్వం పక్కా గృహం మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. ఈ కార్య క్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మిడతాడ మహలక్ష్మినాయుడు, కె.అప్పారావు, గండి ముత్యాల నాయుడు, రొంగలి దేముడు, పల్ల తాతారావు, బర్ల రమణ, మాజీ సర్పంచ్ మోపాడ అప్పారావు, గొల్లవిల్లి రమణ, మోపాడ రాంబాబు, మజ్జి రమణ, ఉప్పలి అప్పలనాయుడు, పెంటారావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



మధురవాడ : శిల్పారామం కళావేదికలో దసరా ఉత్సవాలలో భాగంగా సోమవారం సాయంత్రం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్య క్రమాలు సందర్శకులను విశేషంగ ఆకట్టు కొన్నాయి. విశాఖపట్నంకు చెందిన లీలా డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ప్రద ర్శించిన శాస్త్రీయ మరియు జానపద నృత్యాలు ప్రేక్షకులను అలరించాయి. వినాయక ప్రార్ధనతో మొదలైన కార్య క్రంలో ముకుంద ముకుంద, నాగేంద్ర హరాయ, అఖిలాండేశ్వరి, భారత వేద మున, ముద్దు గారే యశోద, వల్లరి మామ, రాజాం కొండమీద, తదితర పాటలకు కళాకారులూ నృత్యాలతో ప్రేక్షకులను అలరించారు. వీ.లీలావతి నృత్య దర్శ కత్వంలో ఆశ్రిత, వాణి శరణ్య, హనీషా, నవ్యశ్రీ, హేమాన్య, నందిత, ఉజ్వల, తదితరులు నృత్యాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమం శిల్పారామం పరిపాలన అధికారి టి.విశ్వనాథరెడ్డి పర్యవేక్షణలో జరిగింది.

## పర్వతవర్ధినిదేవి అవతారంలో కన్యకాపరమేశ్వరి



విశాఖపట్నం : వన్‌టౌన్ ప్రాంతంలో గల శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా తొమ్మిదవ రోజు (సోమవారం) అమ్మవారు తంజావూరు బృహదీశ్వరుడు (పర్వతవర్ధినిదేవి) అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో తెల్లవారుజామున మూడు గంటలకు మూలవిరాట్‌కు క్షీరాభిషేకం, విశేష కుంకుమార్చన చేసిన తర్వాత అమ్మవారిని పర్వతవర్ధినిదేవి (తంజావూరు బృహదీశ్వరుడు) రూపంలో ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ ప్రధాన ఆస్థానాచార్యులు ఆర్‌బిబి.కుమార్‌శర్మ నేతృత్వంలో 200 మంది మహిళలచే సామూహికంగా శివదేవుని పూజలు నిర్వహించినట్లు దేవస్థాన సంఘం అధ్యక్ష కార్య దర్శులు పెనుగొండ వెంకట చంద్రశేఖర్, దోమా వెంకట బాలాజీకుమార్ తెలిపారు. ఈ ప్రత్యేక పూజలు అనంతరం భక్తులందరికి అన్నప్రసాదం అందజేశారు. సాయం త్రం ఆలయ ప్రాంగణంలో వాసవి హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శరన్నవరాత్రుల ఉత్సవ కమిటీ ఛైర్మన్ మద్ది జగన్‌మోహన్, కో ఛైర్‌పర్సన్ అడ్డగాళ్ళ సునీతదేవి, పెదమల్లు రామారావు, గ్రంధి రామకృష్ణారావు, కంచర్ల జగదీశ్, దుర్గా సోమేశ్వరరావు, వెదుళ్లపల్లి శ్రీనివాసరావు, కడిమిశెట్టి వెంకట రమణ, మహిళా విభాగం సభ్యులు కట్టమూరి ప్రసన్న, కుంచం సత్యవతి, అధిక సంఖ్యలో ఆర్యవైశ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అవగాహన కల్పిస్తున్న యన్‌యస్‌యస్ వాలంటీర్లు

### - యన్‌యస్‌యస్ శిబిరములో మాట్లాడుతున్న ఎస్సై మురళీమోహన్




అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం శ్రీ సత్యదేవ జూనియర్ కళాశాల వారి ఆధ్వర్యంలో సోమవారం కత్తిపుడి, సీతంపేట గ్రామాలలో యన్.యస్.యస్ ప్రత్యేక శిబిరములో అన్నవరం ఎస్సై మురళీమోహన్ ముఖ్య అతిధిగా విచ్చే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ విద్యార్థులు నేరాలకు దూరంగా ఉండా లని, సమాజాన్ని పూర్తిగా అర్ధం చేసు కోవడం వలన విద్యార్థులలో నేర ప్రవృత్తి కలగదని దానికి యన్‌యస్ యస్ సేవా శిబిర ములు ఉపయోగ పడతాయని తెలిపారు. అదేవిధంగా రిఫరల్ స్కూల్ కరస్పాండెంట్ స్లెషర్ బాబు మాట్లాడుతూ యన్.యస్.యస్ వాలంటీర్ల,వ ృద్దులు,వికలాంగులు,పేదవారి పట్ల సహృదయము కలిగి ఉండాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో యన్‌యస్‌యస్ వాలంటీర్లు సాంఘిక,ఆర్థిక సర్వేలు నిర్వ హించి ప్రజల ఆర్థిక,స్థితి గతులను అడిగి తెలుసుకొని వారు ఇచ్చిన ఫిర్యాదులను, అవస రాలను ప్రాజెక్టు వర్కు ద్వారా పై అధికారులకు తెలియజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో యన్.యస్.యస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ గంటసాల వెంకట్,శ్రీమతి మాణిక్యాంబ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ సమావేశం



భీమునిపట్నం: భీమిలి డివిజన్ టిడిపి సమావేశం డివిజన్ అధ్యక్షుడు గంటా నూకరాజు ఆధ్వర్యంలో జరి గింది ఈ సందర్భంగా గంటా నూకరాజు మాట్లా డుతూ ఈనెల 10వ తేదీ న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్య క్షులు మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు విశాఖపట్నం జిల్లాలో జరుగు తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశంకి విచ్చేయుచున్న సందర్భంగా పార్టీ కేడర్ అంతా విమానాశ్రయంలో స్వాగతం పలుకుటానికి వెళ్లాలని పిలుపు నిచ్చారు. 2019 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల తరువాత మొదటిసారి జిల్లాకి వస్తుండడంతో ఘనంగా స్వాగతం పలకాలని తెలిపారు అదేవిధంగా జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యా లయంలో రెండు రోజులు ఉన్నందున భీమిలి నియోజకవర్గ స్థాయి సమావేశం జరిగేటప్పుడు అందరూ పాల్గొనాలని అదేవిధంగా ఈ మధ్యకాలంలో తెలుగుదేశం పార్టీ నుండి కొంతమంది నాయకులు వైఎస్.సి.పి.లోకి వెళ్లడంపై డివిజన్ అధ్యక్షులు గంటా నూక రాజు ఘాటుగా స్పందించారు వ్యక్తిగతమైన స్వార్థంతో పార్టీని మారు తున్నారని, కానీ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఎప్పుడూ పార్టీకి అండగా ఉంటా రని తెలుగుదేశం పార్టీలో ఉన్నప్పుడు నామినేటె పదవులు, పార్టీ పదవులు పొంది వారియొక్క వ్యాపారాలు వ ృద్ధి చేసుకొని ఇప్పుడు పార్టీ అధికార%శీ%లో లేదని స్వార్థంతో వేరే పార్టీలోకి మారుతున్నారని, దీని గురించి ఎవరూ ఆందోళన చెంద వలసిన అవసరం లేదని గంటా నూకరాజు చె ప్పారు. తెలుగుదేశం పార్టీ ఒక సంచ లమని ఎందరికో రాజకీయ ఓనమాలు నేర్పిన పార్టీ అని, ఈరోజు రాజకీయంగా ఇంత చైతన్యం గ్రామ స్థాయి నుండి పట్టణం వరకు వచ్చిందంటే ఒక్క తెలుగుదేశం పార్టీ కారణమని, స్వార్థంతో ఒకరు పార్టీని విడిచిపెట్టి వెళితే మరో పదిమంది పార్టీలోకి వస్తారని ఇలాంటి వాటికి తెలుగుదేశం పార్టీ గాని, కార్యకర్తలు గాని భయపడే ప్రసక్తేలేదని గంటా నూకరాజు హెచ్చరించిరి. వై.సి.పి. మీద రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల్లో వ్యతిరేకత ఉందని ఇలాంటి నాయకులను పార్టీలోకి ఆహ్వానిస్తే ప్రజల్లో ఉన్న వ్యతిరేకత అంతగా ప్రభావం చూపదని మైండ్ గేమ్ ఆడుతున్నారని , తెలుగుదేశం పార్టీ జెండా మోసే ప్రతీ కార్యకర్తకు పార్టీలో సముచితి స్థానం తగిన గౌరవం ఎప్పుడూ ఉంటాదని ఇందులో ఎటువంటి సందేహం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చురకల రమణ, కాసరపు నాగరాజు, పెంటపల్లి. యోగీశ్వ రావు, మారోజు సంజీవకుమార్, గిడుతూరి శ్రీనివాసరావు, కంచెర్ల కామేష్, కాస రపు ఎల్లాజి, కొక్కిరి అప్పన్న, దాసరి వెంకటేష్, జలగడుగుల మురళి, వాసు పల్లి వంశీ, గండిబోయిన పోలిరాజు, వాసుపల్లి గరగయ్య, మూగి నూకరాజు, చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.



శ్రీ శ్రీ శ్రీ కనకమహాలక్ష్మి గాయత్రీదేవి కనకదుర్గ దేవి ఆలయంలో సోమవారం శ్రీ మహిషాసుర మర్ధిని అవతారంలో దర్శనము ఇచ్చిన అమ్మవారు

## నర్సీపట్నంలో ఏపీయూడబ్ల్యూజేకు భారీ షాక్

నర్సీపట్నం : ఏపీయూడబ్ల్యూజే నాయకులు నిరంకుశ వైఖరి, ఒంటెద్దు పోకడను నిరసిస్తూ కొంతమంది సభ్యులు సోమవారం మూకు మ్మడిగా రాజీనామా చేశారు. స్థానిక శారదనగర్ లోని రోటరీ క్లబ్ సమావేశ మందిరంలో సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. దీంతో వారి మూకుమ్మడి రాజీనామా పత్రాలు పత్రికా ముఖంగా తెలియజేశారు. అనంతరం రెండు రోజుల వ్యవధిలో సమావేశమై తదుపరి కార్యాచరణను ప్రకటిస్తామని సభ్యులు తెలియ జేశారు. రాజీనామాలు చేసిన వారిలో ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యులు కె.రామకృష్ణ, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా నాయకులు లంక శివకుమార్, నర్సీపట్నం ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, కార్యదర్శులు, పి.రామ్మో హన్ మురళి, జిటివిఎస్ఆర్‌కె.రాజు,~మిశెట్టి శ్రీధర్, కె.రాజశేఖర్, వి.రామగణేశ్వరరావు రాజీనామాలు చేశారు.

# దోమల నియంత్రణ మిషన్లు ప్రారంభించిన మంత్రి మల్లాడి





యానాం : కేంద్రపాలిత ప్రాంతమైన యానాం నియోజకవర్గంలోని ఒఎన్‌జిసి చమురు సంస్థ సహకారంతో ఐటిఐ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో వేరపాటు చేసిన దోమల నియంత్రణ యంత్రాలను సోమవారం పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు ప్రారంభించారు. యానం శివారు ప్రాంతమైన సావిత్రి నగర్, గిరింపేట, దరియా ల తిప్ప గ్రామాలలో ఐటిఐ లిమిటెడ్ భారత ప్రభుత్వ రంగ సంస్థ ఏర్పాటుచేసిన ట్రాకిటఊ నౌ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ వారు తయారుచేసిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం దోమల నియంత్రణ యంత్రాలను పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి క ృష్ణారావు, పరిపాలనాధికారి శివరాజ్ మీనా, మున్సిపల్ కమిషనర్ గౌరీ సరోజ , ఒఎన్‌జిసి సంస్థ ప్రతినిధి అరవింద్ జె మేర బాల్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు అనంతరం పలువురు మాట్లాడుతూ ఈ యంత్రం యొక్క ఉపయోగాలను వివరించారు సుమారు 500 మీటర్ల పరిసరాల్లో గల దోమల ను ఈ యంత్రం ఆకర్షించి కుఃటుందని వాటి లోని రకాలు వాటి ద్వారా వ్యాపించే వ్యాధులు తదితర అంశాలను ఇంటర్నెట్ ద్వారా తెలియ జేస్తుందని అన్నారు అనంతరం వాటి నివారణకు తగు చర్యలను చేపట్టి నియంత్రించటానికి ఎంతగానో ఈ యంత్రం సహకరిస్తుంది అన్నారు యానం నియోజకవర్గానికి 85 యంత్రాలు అవసరమని ట్రయల్ బెస్లలో పది యంత్రాలను మాత్రమే మూడు ప్రాంతాల్లో ఏర్పాటు చేయడం జరిగిందని వీటి యొక్క పనితీరును బట్టి మిగిలిన 75 యంత్రాలను ఒఎన్‌జిసి సహకారంతో ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు

## భవన నిర్మాణ కార్మికులకు మద్దతుగా భాజాపా బిక్షాటన

కాకినాడ: ఇసుక సంక్షోభంతో పనులు కోల్పోయిన భవన నిర్మాణ కార్మిక సమస్యలపై మద్దతు పలుకుతూ భారతీయ జనతా పార్టీ మజ్దూర్ మోర్చా ఆధ్వర్యంలో నగరంలో బిక్షాటన చేసారు.కాకినాడ బాలాజీ చెరువు సెంటర్ నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు జరిగిన బిక్షాటనలో భాజాపా శ్రేణులు,భవన నిర్మాణ కార్మికులు.... జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు యెనిమిరెడ్డి మాల కొండయ్య, నగర అధ్యక్షుడు చిట్నీడి శ్రీనివాస్,మజ్దూర్ మోర్చా నాయకులు, భవన నిర్మాణ కార్మికుల నాయకులు పాల్గొన్నారు.

## వినియోగదారుల హక్కులు, చట్టాలుపై అవగాహన కార్యక్రమం



విశాఖపట్నం : వినియోగదారుల హక్కులు, చట్టాలు వంటి అంశాలపై వినియోగదారుల హక్కుల సంస్థ సింహాచలం గోశాల వద్ద అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వినియోగదారుల హక్కుల సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు వికాస్ పాండే మాట్లాడుతూ వినియోగదారులు ఏ వస్తువు కొనగోలు చేసినా బిల్లు తప్పకుండా తీసుకోవాలని, వాటి - ద్వారా వస్తువు నాణ్యత, ఇతర సమస్యలు తలెత్తిన వినియోగదారులకు న్యాయం జరుగుతుందన్నారు. వినియోగదారుల పక్షాన తాము ఎల్లప్పుడూ పోరాటం చేస్తామని వారికి అండగా వుంటామని వికాస్ పాండే తెలిపారు. అలాగే ఇటీవల కేంద్రప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఒక్కసారి మాత్రమే వినియోగించే ప్లాస్టిక్ ను పూర్తిగా విడనాడాలని, దీనికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వాకర్స్ క్లబ్ ప్రతినిధులను కోరారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, గొర్లె శ్రీనివాస నాయుడు, పి. ప్రసాద్, రాజా, గణేష్ జయరాజ్, వాకర్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## చంద్రబాబు పర్యటన విజయవంతం చేయండి



అనకాపల్లి: మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశంపార్టీ అధినేత నారాచంద్ర బాబు నాయుడు ఈనెల 11న అనకాపల్లి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో నిర్వహి ంచే సమీక్ష సమావేశాన్ని జయప్రదం చేయాలని, శాసన మండలి సభ్యులు బుద్ద నాగజగదీష్, మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ, విజ్ఞప్తి చేసారు. తెలుగుదేశంపార్టీ కార్యాల యంలో సోమవారం ఏర్పాటు చేసిన సమన్వయ కమిటీ సమావేశంలో కార్యకర్తలు అభిమానలు, పార్టీ నాయకులతో సమావేశం నిర్వహి ంచారు. కార్యకర్తలు సమస్యలు తెలుసుకోవడానికి చంద్రబాబు వస్తున్నారన్నారు. అందరినీ ఉద్దేశించి మాట్లాడతారని చెప్పారు. కార్యకర్తల సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. సుమారు 150 మందిని కలుస్తానన్నారు. కార్యకర్తలతో నూతన ఉత్తేజం నింపేందుకే ఈ పర్యటన ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కార్యకర్తలపై దాడులు స్థానిక సంస్థల ఎన్నికలలో విజయం సాదించడానికి ఈసమావేశంలో చర్చించదడం జరుగుతుంద న్నారు. 10న విచ్చేస్తున్న చంద్రబాబుకు ఏయిర్‌పోర్టులో స్వాగతం పలికేందుకు ప్రతీ గ్రామం నుండి కార్యకర్తలు తరలిరావాలన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు కొణతాల వెంకటరావు, మళ్ల సురేంద్ర, డాక్టర్ నారాయణరావు, కొణతాల శ్రీను, తాకాశి బాబు, దనాల విష్ణుచౌదరి, పలక సత్యనారాయణ, కొణతాల నూకునాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన రైతులకు రైతు భరోసా అందిస్తాం



నాతవరం: అర్హులైన రైతులు అందరికీ రైతు భరోసా అందిస్తామని నర్సీపట్నం ఆర్డీవో రోణంకి గోవిందరాజులు అన్నారు. సోమవారం నాతవరం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్, ఎంపిడిఒ, వ్యవసాయాధి కారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ అర్హులైన రైతులందరికీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు భరోసా అందించేందుకు పూర్తి స్థాయి వివరాలు నమోదు చేశామన్నారు. అందులో ఎంపిక కాబడిన జాబితా సిద్ధం చేసి గ్రామ సభల్లో రైతుల జాబితాలు రైతులకు తెలియపరచేందుకు గ్రామసభల నిర్వహించడం జరుగుతుందని, ఈ పథకం అర్హులైన వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. అనంతరం ఆయన మండలంలో జరగబోవు ఎం.బెన్నవరం గ్రామంలో జరుగుతున్న గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ ఈ పథకం అర్హులైన రైతులందరికీ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఒ ఎల్.యాదగిరీశ్వరరావు, వ్యవసాయాధికారి ఇ.శైలజ తదితరులు పాల్గొన్నారు.

## 10న అనకాపల్లికి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు రాక



అనకాపల్లి: శాసనమండలి సభ్యులు బుద్ద నాగజగదీశ్వ రరావు, కుమారుడు వివాహ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 10వ తేదీన అనకాపల్లి రావుగోపాలరావు కళాక్షేత్రానికి విచ్చేస్తున్న సందర్భం గా పట్టణ సిఐ భాస్కరరావు, ట్రాఫిక్ సిఐ ప్రసాదరావులు రావుగోపాలరావు కళాక్షేత్రం, డీసీఎంఎస్ గ్రౌండ్, ఉప్పల చంద్రశేఖర్ కళ్యాణ మండపాలను సోమవారం ఉదయం పరిశీలించారు. విశాఖ నుండి అనకాపల్లి కళ్యాణ మండపాలనికి వచ్చే రహదారులను, ఇతర అతిధులను ఎవరెవరు వస్తున్నారనే విషయాలను ఎమ్మెల్యే బుద్ద నాగజగధీశ్వరరావును అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు డాక్టర్ కేకేవీఏ నారాయణరావు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొణతాల వెంకటరావు, బొలిశెట్టి శ్రీనువాసరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు భరోసాకు అర్హులను గుర్తించాలి

### ఎంపిడిఒ అరుణశ్రీ



మాకవరపాలెం: గ్రామ వాలంటీర్లు రైతు భరోసాకు అర్హులైన రైతులను గుర్తించాలని మాకవరపాలెం ఎంపిడిఒ అరుణశ్రీ తెలిపారు. సోమవారం పంచాయతీ కార్యాలయంలో వాలంటీర్లకు, రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు భరోసాకు అర్హులైన వారిని గుర్తించి వివరాలు సేకరించాలన్నారు. ఎప్పుడు అడిగితే అప్పుడు వివరాలు అందించడానికి వాలంటీర్లు సిద్ధంగా ఉండాలన్నారు. దీనిపై ఎటువంటి నిష్పక్షపాతంగా పని చేసి అర్హులైన రైతులను గుర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లగుడు అప్పల శివరామ్, రుత్తల శ్రీనివాసరావు, వీఆర్వో సూర్యనారాయణ, వాలంటీర్లు, రైతులు పాల్గొన్నారు.

## హత్య కేసులో నిందితుని అరెస్టు :ఎస్పీ నయీమ్ అస్మీ



కాకినాడ : కాకినాడ టూటౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో గత జూన్ జరిగిన జంట హత్యకేసులో నిందితుడిని అరెస్టు చేసి అతని వద్ద నుండి రూ.4లక్షల75వేలు రికవరీ చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ అద్నామ్ నయీమ్ అస్మీ వెల్లడించారు. డబ్బు కోసమే నిందితుడు హత్యలు చేసినట్లు తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం బిక్కవోలు మండలం ఊలపల్లి గ్రామానికి చెందిన అంబటి వీర్రాజు (35) అలియాస్ వీరబాబు స్థానిక ముమ్మిడి వారి వీధిలో నివాస ముంటున్న తుమ్మలపల్లి సత్యానందం అలియాస్ నందా టైలర్స్(66)ఇంటిలో కొంత కాలం నివాసముండి వారి ఇంటి అనుపానులు కనిపెట్టి వారితో సాన్నిహిత్యం పెంచుకొని వీరి హత్యలకు పథకరచన చేసి ఇనుప సుత్తితో జూన్ 6న రాత్రి 8.30ని॥ల సమయంలో ఒంటరిగా ఉన్న సత్యానందం భార్య మంగతాయారు తలపై సుత్తితో అత్యంత కిరాతకంగా కొట్టి చంపి ఆమె ఒంటిపై ఉన్న బంగారు వెండి వస్తువులు సంగ్రహించి తిరిగి వెళ్ళి పోతున్న సమయంలో మంగతాయారు భర్త సత్యానందం బయటకు వెళ్ళి తిరిగి వచ్చి డోర్ బెల్ పదే పదే కొడుతుండగా ముద్దాయి వీర్రాజు తలుపు తీసి అతనిని లోనికి రానిచ్చి అదే సుత్తితో విచక్షణా రహితంగా కొట్టి చంపి తను వచ్చిన బండిపై పరారయ్యాడని తెలిపారు.సంచలనం కలిగించిన ఈ కేసులో ఏలూరు రేంజ్ డిఐజి ఎఎస్.ఖాన్ ఆదేశాలపై జిల్లా ఎస్పీ అస్మీ పర్యావేక్షణలో కాకినాడ డిఎస్పీ కె.కుమార్, సిఐ ఈశ్వరుడు బృందం ముమ్మరంగా గాలించి నిందితుడుని అరెస్టు చేయడం జరిగిందన్నారు.నిందితుడు గతంలో రెండు సం॥ల బాటు అదేఇంటిలో అద్దెకు ఉన్నాడని స్టాక్ మార్కెట్ బ్రోకరుగా ఉన్న నిందితుడు వీర్రాజు నష్టాల పాలై చోరీకి వెళ్ళి హత్యలు కూడా చేసాడని ఆధారాలు దొరకకుండా ఉండేందుకు పలు డాక్యు మెంట్లు తగుల బెట్టాడని వెల్లడించారు. నిందితుని వద్ద నుండి 125 గ్రాముల బంగారు ఆభరణములు, 924 గ్రాల వెండి వస్తువులు, మొత్తం రూ.4,75,580లు రికవరీ చేయడం జరిగిందన్నారు.

## నేడు షిర్డీసాయి ఆలయంలో పుణ్యతిథి, విజయదశమి వేడుకలు

చోడవరం: మండలంలోని వెంకన్నపాలెం షిర్డీసాయి ఆలయంలో స్వామి వారి పుణ్యతిథి, విజయదశమి మహోత్సవం వేడుకలను నేడు(మంగళవారం) అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు షిర్డీసాయి సంక్షేమ సేవా సంఘం సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. షుగర్ ఫ్యాక్టరీ ఛైర్మన్, మేనిజింగ్ డైరెక్టర్లు ఆధ్వర్యంలో జరిగే వేడుకలలో భాగంగా ఉదయం 7 గంటలకు స్వామి వారికి పంచామృతాభిషేకం, ధృవ మూర్తికి విశేష సహస్ర నామ అర్చనలు, ఉదయం 10 గంటలకు ముతైదువులచే సామూహిక కుంకుమార్చన, సాయంత్రం 5.30 గంటలకు శమీ పూజ, ఆశీర్వచనాలు ఉంటాయని భక్తులు పాల్గొనాలని ఈ సందర్భంగా కోరారు.

## ఇసుకకు ప్రత్యామ్నాయంగా కృత్రిమ ఇసుక

### క్రెడాయ్ సమావేశంలో గీతం రిజిస్ట్రార్ వెల్లడి



సాగర్‌నగర్: రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న ఇసుక కొరతను ఎదుర్కొనడానికి, ఇసుక తవ్వకాల ద్వారా పర్యావరణానికి ముప్పు కలగకుండా చూడడానికి ప్రత్యామ్నాయంగా రాతి పొరల నుంచి, పారిశ్రామిక వ్యర్థాల నుంచి తయారయ్యే కృత్రిమ ఇసుకను నిర్మాణ రంగంలోని సంస్థలు, ప్రభుత్వాలు ప్రోత్సహించాలని ప్రముఖ సివిల్ ఇంజనీరింగ్ నిపుణుడు, గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ సూచించారు. క్రెడాయ్ ఆధ్వర్యంలో సోమవారం సీతమ్మధారలోని కెసిఆర్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ధర్మల్ విద్యుత్ కేంద్రాల నుంచి వెలువడే ఫ్లైయాష్‌ను అలాగే రంపపు పొట్టు తదితరాలను నిర్మాణ రంగంలో కాంక్రీట్‌కు ఉపయోగిస్తున్నారని అదే విధంగా రాక్‌శాండ్‌ను ఇసుక స్థానంలో ఉపయోగించడం ప్రపంచ వ్యాప్తంగా జర్మనీ, జపాన్ , అమెరికా, యుకే దేశాలలో పెరుగుతుందని ఆయన తెలిపారు. ఎప్పటినుంచో తీవ్ర ఇసుక కొరతను ఎదుర్కొంటున్న కర్ణాటక 20 మిలియన్ల సామర్థ్యం గల 164 కృత్రిమ ఇసుక తయారీ కేంద్రాలను నిర్వహిస్తోందని తెలిపారు. తెలంగాణా, తమిళనాడు, గుజరాత్‌లలో సహితం ఈ తరహ ఉత్పత్తి కేంద్రాలు ఉన్నాయని పేర్కొన్నారు. పుణే- ముంబై ఎక్స్‌ప్రెస్ హైవే, తిరువనంతపురం అంతర్జాతీయ విమానాశ్రయం పూర్తిగా కృత్రిమ ఇసుకతో నిర్మించినవే అని తెలిపారు. సహజ సిద్దంగా లభించే ఇసుక కంటే ఈ విధంగా కృత్రిమంగా తయారైన ఇసుక అధిక ప్రయోజనకరమని, దీనిపై ప్రజలలో అవగాహన కలిగించాలని ఆయన సూచించారు. వీలైతే ప్రభుత్వ నిర్మాణాలను కృత్రిమ ఇసుకతో చేపట్టాలని ఆయన సూచించారు.

## రైతు భరోసా జాబితాను సిద్ధం చేయండి

### నర్సీపట్నం ఆర్డీవో గోవిందరావు



గొలుగొండ: రైతు భరోసా పథకంలో రైతుల జాబితాను సిద్ధం చేయాలని నర్సీపట్నం ఆర్డీవో ఆర్.గోవిందరావు తెలిపారు. చోద్యం గ్రామంలో సోమవారం రైతు భరోసా పథకంపై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతీ రైతు ఈ పథకంలో లబ్ధి పొందాలని తెలిపారు. ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రైతులకు కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. రైతు భరోసా పథకంలో అర్హత ఉన్న ఏ రైతు లేకుండా ఉండకూడదని దీని కోసం రెవెన్యూ, వాలంటీర్లు, వ్యవసాయశాఖ సంయుక్తంగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటేశ్వరరావు, డిటి ఆనందరావు, ఎఒ మధుసూధనరావు, స్థానిక వైసిపి నాయకులు, వాలంటీర్లు, రైతులు, వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ మద్యం షాపులను గ్రామాలను దూరంగా మార్చాలి

### స్పందించకుంటే నిరాహారదీక్షే శరణ్యం



నాతవరం: మండల సముదాయానికి దగ్గరగా ఉన్న ప్రభుత్వ మద్యం షాపుని గ్రామానికి దూరంగా మార్పు చేయాలని మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు సోమవారం నాతవరం తహశీల్దార్ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెల 9వ తేదీన నాతవరం ఎంపిడిఒకు స్పందనలో మద్యం షాపుని గ్రామానికి దూరంగా పెట్టాలని వినతిపత్రం ఇచ్చామన్నారు. తర్వాత గత నెల 16న కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశామన్నారు. అదే విధంగా ఈ నెల 2న నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్‌కు ఈ విషయమై విన్నవించడం జరిగిందన్నారు. నర్సీపట్నం ఎక్సైజ్ సిఐకి తెలియజేసినా పట్టించుకోలేదన్నారు. మండల కేంద్రం పోలీస్‌స్టేషన్, తహశీల్దార్, ఎంఇఒ కార్యాలయం, మండల మహిళా సమాఖ్య, వెలుగు కార్యాలయం, పోస్టాఫీసు ఎదురుగా కొత్త మద్యం షాపు పెట్టి ప్రజలకు ఇబ్బందికరంగా ఉందన్నారు. చుట్టూ బెల్టుషాపులు వెలిసి ఇష్టానుసారంగా రాత్రి 11 గంటల వరకూ మద్యం విక్రయాలతో పాటు చెత్తాచెదారం వేస్తున్నారన్నారు. కావున తక్షణమే స్పందించి షాపును ఊరికి దూరంగా మార్చాలని, లేదంటే నిరాహారదీక్షలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఒబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.విక్రమ్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు, సోషల్ మీడియా కన్వీనర్ గొంప సత్యనారాయణ, జిల్లా కిసాన్ మోర్చ నాయకులు వేముల సూర్యనారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పోడు భూములకు సాగు పట్టాలు ఇవ్వాలని ధర్నా



గొలుగొండ: గొలుగొండ మండలం ఉన్నటువంటి పోడు భూములకు దీర్ఘకాలికంగా పోరాడుతున్న రైతులకు ఇప్పటి వరకు సాగు పట్టాలు ఇవ్వలేదని, వెంటనే సాగు పట్టాలు ఇవ్వాలని నర్సీపట్నం నియోజకవర్గ జనసేన నాయకులు రాజాన వీరసూర్యచంద్ర ఆధ్వర్యంలో గొలుగొండ తహశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం అయినా సరే ఈ సమస్యను పరిష్కరిస్తారని రైతులు ఎదురు చూస్తున్నారన్నారు. ఇక్కడున్న రైతులు సాగు చేసుకుంటున్నా కానీ ఈ భూమికి సంబంధించి పెట్టుబడుల నిమిత్తం అప్పు తెచ్చుకోవాలన్న కనీసం ఈ ప్రభుత్వం పెట్టిన రైతు భరోసా పథకానికి అర్హులు కాలేకపోతున్నార న్నారు. వెబ్‌ల్యాండ్‌లో చాలా మంది రైతుల పేర్లు నమోదు కాలేదన్నారు. దీని వల్ల బ్యాంకుల నుండి అప్పులు తెచ్చుకోలేక అవస్థలు పడుతున్నారన్నారు. అంతేకాకుండా ఇప్పుడున్న రైతు భరోసా పథకానికి కూడా అర్హులు కాలేకపోతున్నారని తెలిపారు. ఈ మధ్యనే ముగిసిన రైతు భరోసా నమోదు చాలా మంది రైతులకు అవగాహన లేక వాలంటీర్ ఇంటికి వచ్చే సమయానికి రైతులు ఇంటి వద్ద లేక చాలా మందవి నమోదు చేసుకోలేకపోయారన్నారు. కావున ప్రతీ అర్హత గల రైతు రైతు భరోసా పథకంలో చేరేలా నమోదుకు మరికొద్ది రోజులు గడువు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వూడి చక్రవర్తి, గుడివాడ లక్ష్మణ్, శివ, పాతాళ శివ, గోకాడ రత్నారావు పాల్గొన్నారు.




చదవండి..
చదివించండి..
**విజయభాను**
















## ఏపీలో మూడు జిల్లాలకు పిడుగు హెచ్చరిక

విశాఖ: విశాఖ, తూర్పు గోదావరి, శ్రీకాకుళం జిల్లాల్లో పిడుగులు పడే అవకాశం ఉందని ఆర్టీజీఎస్ హెచ్చరించింది. విశాఖ జిల్లా చోడవరం, చీడికాడ, మాడుగుల, బుచ్చయ్యపేట, రావికమతం, నర్సీపట్నం, కోటవురట్ల ప్రాంతాల్లో పిడుగులు పడే అవకాశం ఉందని పేర్కొంది. తూర్పు గోదావరి జిల్లా తుని, రౌతులపూడి, కోటనందూరు, శ్రీకాకుళం జిల్లా సీతంపేట, పాతపట్నం, భామిని ప్రాంతాల్లో పిడుగులు పడే అవకాశం ఉందని ఆర్టీజీఎస్ తెలిపింది. ప్రజలు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని ఆర్టీజీఎస్ హెచ్చరిక జారీ చేసింది. ఆధునిక టెక్నాలజీతో ముందే సంభవించే విపత్తులను పసిగడుతున్నారు.










# ఏపీ హైకోర్టు తొలి సీజేగా జీకే మహేశ్వరి




అమరావతి : ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తొలి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ జితేంద్రకుమార్ మహేశ్వరి ప్రమాణస్వీకారం చేశారు. సోమవారం ఉదయం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్ ఆయనతో ప్రమాణస్వీకారం చేయించారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఈ కార్యక్రమం జరిగింది. ప్రమాణ స్వీకారానికి జీకే మహేశ్వరి కుటుంబసభ్యులు, హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరిస్తున్న జస్టిస్ ప్రవీణ్‌కుమార్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎల్‌వీ సుబ్రహ్మణ్యం, హైకోర్టు అడ్మిన్ రిజిస్ట్రార్ పురుషోత్తం, పలువురు న్యాయమూర్తులు హాజరయ్యారు. అనంతరం తుమ్మల పల్లి కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన తేనేటి విందులో సీజే జేకే మహేశ్వరి,సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ పాల్గొన్నారు.

### ఏపీ జ్యుడిషియల్ ప్రివ్యూ కమిటీ వెబ్‌సైట్ ఆవిష్కరణ

ఆంధ్రప్రదేశ్ జ్యుడిషియల్ ప్రివ్యూ కమిటీ వెబ్‌సైట్‌ను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరించారు. కమిటీ చైర్మన్ శివశంకరరావుతో కలిసి వెబ్‌సైట్, లోగోను సోమవారం ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన చట్టం ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయముల (న్యాయపరమైన ముందు సమీక్ష ద్వారా పారదర్శకత), 2019 చట్టము 14.08.2019 నుండి అమలులోకి వచ్చిన విషయం తెలిసిందే.

ఈ చట్టం ప్రకారం వివిధ శాఖల్లో రూ.100 కోట్లు అంతకన్నా ఎక్కువ విలువ కలిగిన పనుల వివరాలను ముందు న్యాయ పరిశీలనకు పంపుతారు. ఏ ప్రాజెక్టుకు సంబంధించిన టెండర్ అయినా ముందుగా కమిషన్ ముందుకు వస్తుంది. ఆ తరువాత కమిషన్.. టెండర్ డాక్యుమెంట్‌ను పబ్లిక్ డొమైన్‌లో వారం రోజుల పాటు పెడతారు. ఆ టెండరుకు సంబంధించి ఎవరైనా సలహాలు సూచనలు చేయడానికి వీలుంటుంది. అన్ని ప్రక్రియలు పూర్తయిన తర్వాతే టెండర్లను ప్రభుత్వం ఆమోదించనుంది. వెబ్‌సైట్: judicialpreview.ap.gov.in



# తిరుమలలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

తిరుపతి: తిరుమలలో అంగరంగ వైభవంగా సాగుతున్న శ్రీనివాసుని వార్షిక బ్రహ్మోత్సవాలు చివరి దశకు చేరుకున్నాయి. గడచిన ఏడు రోజులుగా వివిధ వాహనాలపై మాడ వీధుల్లో విహరిస్తూ భక్తులకు అభయ ప్రదానం చేసిన స్వామివారు సోమవారం ఉదయం మహారథంపై ఊరేగారు. రాత్రి జరిగే అశ్వవాహన సేవతో స్వామివారి సేవలు పరిసమాప్తం కానున్నాయి. అశ్వ వాహన సేవలో దుష్ట శిక్షకునిగా కల్కి అవతారంలో దర్శనమివ్వనున్నారు.

ఈ వాహనంపై స్వామి వారు క్షత్రియ లక్షణాలు కలిగిన తలపాగా, దూసిన కరవాలంతో, విశేష తిరు ఆభరణాలతో అలంకారమై మాడ వీధుల్లో ఊరేగుతారు. కలియుగాంతంలో దుష్టశిక్షణ... శిష్టరక్షణ చేసి ధర్మాన్ని పునఃప్రతిష్ట చేసే కల్కిమూర్తి రూపం నిజంగా అపురూపం.





బ్రహ్మోత్సవాలలో అశ్వవాహన సేవతో స్వామి వారి వాహన సేవలు ముగియనున్నాయి.

● VIJAYABHANU - Visakhapatnam ●
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com